నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
7 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# అన్నదాతకు కంట కన్నీరు!!

**'మిచౌంగ్' తుపాను విలయ తాండవంతో అపార నష్టం**

**చెరువులను తలపించిన పంట పొలాలు**

**నీట మునిగిన మిరప, పొగాకుతో పాటు వివిధ పంటలు**

**మిరప రైతులకు కోలుకోలేని తుఫాన్ దెబ్బ**

**జిల్లా వ్యాప్తంగా 2580.48 హెక్టార్లలో దెబ్బతిన్న వివిధ పంటలు**

**సుమారు 2883 మంది రైతులకు తీవ్ర నష్టం**

**పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకోవాలి**

**విపక్షాలు, రైతు సంఘాల నేతలు విపక్షాలు డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుపాను అన్నదాతకు అపార నష్టం మిగిల్చింది. ఊహించని ప్రకృతి విపత్తుతో అన్నదాత ఆర్థికంగా చితికిపోయాడు. మూడు రోజుల పాటు విలయతాండవం చేసిన మిచౌంగ్ తుపాను ప్రకాశం జిల్లావ్యాప్తంగా రైతన్నలను కుంగదీసింది. ఎడతెరిపిలేని వర్షాలతో పంట పొలాలు నీటమునిగాయి. చేతికందొంచిన వివిధ రకాల పంటలు నీటపాలైయ్యాయి. ముఖ్యంగా మిరప, పొగాకు పంట రైతులకు కన్నీటిని మిగిల్చింది. జిల్లా వ్యాప్తంగా మిరప పంట 2456.57 హెక్టార్లలో దెబ్బంది. సుమారు 2697 మంది మిర్చీ రైతులు నష్టపోయారు. 95.60 హెక్టార్లలో అరటి పంట దెబ్బ తినగా, 136 మంది రైతులు నష్టపోయారు. ఇలా మిరప, పొగాకు పంటలతో పాటు బొప్పాయి, దానిమ్మ, బంతి, టమోట, చామదుంపలు పంటలు కూడా




దెబ్బతిన్నాయి. ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం దెబ్బతిన్న పంట పొలాలను సర్వే చేశారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్వయంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో తుఫాన్‌కు దెబ్బతిన్న పంట పొలాల అంచనా నివేదికను సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లావ్యాప్తంగా వివిధ పంట పొలాల నష్టం అంచనా వివరాలను అధికారులు వెల్లడించారు.

**పంటల నష్ట అంచనా**

కొండేపి మండలంలో పరిధిలోని గ్రామాల్లో సుమారు 156.40 హెక్టార్లలో మిర్చీ పంట దెబ్బతింది. మిచౌంగ్ తుఫాన్ దాటికి నీట మునిగాయి. పంట పండించిన 161 మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు అంచనా వేశారు. అదే విధంగా సంతనూతలపాడు మండల పరిధిలో అరటి, మిర్చి, బొప్పాయి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు సుమారు 97.83 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 100 మంది రైతులు నష్టపోయారు. ఒంగోలు మండల పరిధిలోని గ్రామాల్లో 54.17 హెక్టార్లలో మిరప పంట దెబ్బతింది. 44 మంది రైతులు నష్టపోయారు. జరుగుమల్లి మండల పరిధిలోని గ్రామాల్లో సుమారు 176 హెక్టార్లలో మిరప పంట దెబ్బతింది. 198 మంది

మిగతా 3లో




**బాపట్ల జిల్లాలో పంట పొలాలు పరిశీలించిన కలెక్టర్ రంజిత్‌భాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి**

# నష్టపోయిన రైతులను ఆదుకోండి

**తుపానుతో నష్టపోయిన పంటలను సర్వే చేయండి - దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందేలా చూడాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశం - నాగులుప్పలపాడులో పంటలను పరిశీలించిన కలెక్టర్**

ఒంగోలు, నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను వలన నష్ట పోయిన రైతులందరినీ ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులెవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తోపాటు జిల్లా స్పెషల్ ఆఫీసర్ పి.ఎస్. ప్రద్యుమ్న, ఎస్.పి మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. తుఫాను వలన ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా




చర్యలు చేపట్టామని, ప్రభావిత ప్రాంత ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించామని చెప్పారు. కాగా, తుఫాను బాధిత ప్రజలకు, రైతులకు జిల్లా యంత్రాంగం అండగా ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరించారు. తుఫాను వలన సుమారు పది హేను వేలకు పైగా హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. పంటల స్థాయి, దెబ్బతిన్న తీరుపై సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నష్టపోయిన రైతులందరికీ పంటల స్థాయిని బట్టి సబ్సిడీ విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 236 గ్రామాలలో విద్యుత్ సరఫరాలో



మిగతా 3లో

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: మంత్రి మేరుగ నాగార్జున

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మీచౌంగ్ తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున తెలియ జేశారు.మంగళవారం మండలంలోని జంపని, వేమూరు, వరహాపురం,పెరవలి గ్రామాల్లో నేల వాలిన వరి పంట పొలాలను పరిశీలించారు, ఆరుగాలం రైతులు శ్రమకూర్చి పండించిన పంటలు తుఫాన్ కారణంగా దెబ్బతినటం బాధాకరమన్నారు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని పూడ్చలేమని,పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు,ఇప్పటికే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తుఫాన్ నష్టాన్నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే పంట నష్టపోయిన పొలాలను ఎన్యూమి రేషన్ చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు,అదేవిధంగా పంటల నష్టం అంచనాలను తయారు చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు, ఆయనతో పాటు డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొం డలు,దాది సుబ్బారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, భట్టిప్రోలు మండల పరిధి లో పరిశీలన సందర్భంగా దారా చెన్నయ్య, వేల్పూరి బాలసుబ్రమణ్యం (చిన్నారి),వేల్పూరి నాగేశ్వరరావు,షేక్ సలీం, పీజీ అరుణ్ శాస్త్రి,దున్నా నరేష్ బాబు,గుమ్మడి దాని యేలు, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు వైసీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## తుఫాన్ వల్ల నేలకొరిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీమంత్రి



కొల్లూరు, మేజర్‌న్యూస్ : కొల్లూరు మండలం, క్రాప అడ్డరోడ్డు వద్దకు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మరియు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్ ప్రసాద్ కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు మైనేని మురళి జనసేన. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నేలకొరిగిన పంట పొలాలు మరియు తడిచిన ధాన్యం మరియు నీటిలో మునిగిన వరీ వొదెలను పరిశీలించారు మరియు రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, రైతులకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం మరియు అన్ని మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల టీడీపీ - జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కాపు దహన సంస్కారాలకు బాపట్ల కాపు సంఘం చిరు సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి వారి పాలెంలో ఇమ్మడిశెట్టి సతీష్ తండ్రి హనుమంతరావు మంగ్లవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇమ్మడిశెట్టి సతీష్ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని ఇమ్మడిశెట్టి వారి పాలెం కాపు సంఘం పెద్దలు తెలియ పరచడంతో వారి కుటుంబానికి కాపు సేవ సంఘం తర పున కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇకుర్తి శ్రీనివాస రా వు ఓదార్చి వారి తండ్రి భౌతిక కాయానికి పూలదండ వేసి నివాళులు అర్పించి వారికి 10000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాపట్ల కాపు సం ఘం నాయకులు,పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన టిడిపి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజోలు గ్రామంలో పునరావస్థ కేంద్రంలో ఉంటున్న తుఫాన్ బాధితులకు గురువారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తాత ఏడుకొండలు ఆధ్వర్యంలో రాజోలు గ్రామ టిడిపి నాయకులు వారికి దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొట్టు స్వామి, మాజీ సర్పంచ్ తుళ్లూరు శివ వెంకట రామారావు, మాజీ ఉపసర్పంచ్ దొంతుబోయిన నాగమల్లేశ్వర్ రెడ్డి, తాతా సీతయ్య, తాతా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికపై తూటికాడ తొలగింపు



నగరం, మేజర్‌న్యూస్ : తుఫాను కారణంగా వరి పంటను ముంచేస్తున్న మురుగునీరు బయటికి పోయేం దుకు యుద్ధప్రాతిపదికపై తూటికాడ తొలగించేందుకు ఎం పీపీ చింతల శ్రీకృష్ణయ్య చర్యలు చేపట్టారు. బుధవారం మండల పరిధిలోని చిరకాలవారిపాలెం వద్ద మురుగు కాల్వలో పేరుకుపోయిన తూటికాడను ప్రొక్లెయినర్లతో తొలగించారు.

## మిచాంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతులు ధైర్యాన్ని కోల్పోవద్దు



కర్లపాలెం, మేజర్‌న్యూస్ : కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, గ్రామంలో నష్ట పోయిన రైతులను పరామర్శించారు. నష్టపోయి కష్టాలలో ఉన్న రైతులను ఆదుకునే దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఈ విధంగా తుఫాన్ కారణంగా నష్ట పోవటం చాలా బాధాకరం అని తెలియ జేశారు. నష్ట పోయిన రైతులు ధైర్యాన్ని కోల్పోవద్దు అని, జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చారు. తన సెగ్మెంట్ లోని నల్లమోతు వారి పాలెం మరియు కొత్త నందాయ పాలెం గ్రామాలలో వరి, పచ్చి మిర్చి, వేరుసెనగ, మినుము, పెసర మరియు మొక్క జొన్న పంటలు వేసిన రైతులు పూర్తిగా దెబ్బ తిన్నట్లు తెలియ జేశారు. సంబంధిత వ్యవసాయ మరియు డ్రైనేజ్ అధికారులతో కూడా మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోనీ రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతుల ను కూడా ప్రభుత్వం ఆదు కుంటుంది అని తెలియ జేశారు. రైతులు కూడా సంయమనాన్ని పాటించి అధికారులకు సహకరించాలి అని కోరారు. పంటలు పరిశీలన కార్యక్రమంలో వి ఆర్ ఓ సుధాకర్ రెడ్డి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ నవ్యశ్రీ, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యు టి ఎఫ్ ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని తాసిల్దార్ నెహ్రూ బాబు అన్నారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో మండలంలోని రోడ్లు, పల్లపు ప్రాంతాలు జలమయం అయా ఈ ఈ సందర్భంగా స్పందించిన యుటిఎఫ్ నిజాంపట్నం శాఖ వారు బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని 60 ఎస్టీ కుటుంబాల వారికి దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో యుటిఎఫ్ ముందుంటుందని గతంలో కరోనా సమయంలో కూడా పేద కుటుంబాల వారికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తుఫాను బాధితులకు సాయం చేయాలన్నారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి జి శేషు గోపాలం, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ పాపయ్య, మండల అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్ రావు, గౌరవ అధ్యక్షులు వై శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ డి హరిబాబు, ఎండి హుస్సేన్ యుటిఎఫ్ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పోయిన ప్రతి రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలి: వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్ : పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు . కర్లపాలెం మండలం కొత్త నందాయ పాలెం గ్రామంలో పంటపొలాలను ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంట పొలం లో నీరు నిల్వ ఉండటంతో రైతు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆదుకొవాలని అన్నారు.వ్యవసాయ అధికారులు మండలం లో ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనా వేసి రైతులకు ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కల వెంకటస్వామి ,వై భూపతిరావు ,పిట్ల వసంతరెడ్డి, కుంచాల నాగిరెడ్డి ,మంతెన వెంకటారమరాజు ,బుల్లియ్య ,రఫి ,గపూర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పంట నష్టాన్ని అంచినా వేయాలి-కలెక్టర్ రంజిత్ భాష



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా పొలాల్లో నిలిచిన నీటిని బయటికి పంపే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కనగాల గ్రామ శివారులో భారీ వర్షాలకు నీటి మునిగిన వరి పైరును, రైతులు చూపించిన వరి కంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు వివరాలను సేకరించి పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి తమ్మాజీరావు, వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

- మాడా సుబ్రహ్మణ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్ .తుఫాను ప్రభావంతో కర్లపాలెం మండలం చింతయపాలెం గ్రామంలో దెబ్బతిన్న గృహాల బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు, నల్లమోతు వారి పాలెం గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం బుధవారం నిత్యవసర వస్తువులు అందజేసి ఆర్థిక సాయం చేశారు. భారీ వర్షం, ఈదురు గాలులతో నేల వాలి నీట మునిగిన వరి పొలాలను పరిశీలి ంచి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని రైతులను కోరారు. ప్రతి రైతుకు సాయం అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం తో పాటు టిడిపి సీనియర్ నాయకులు దొప్పలపూడి వెంకట అప్పారావు ,ఈవూరి సుమిత్ర, రమేషు, దుర్గాప్రసాద్, తిరుపతయ్య, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కా శీ , తదితరులు పాల్గొన్నారు.

## సుజ్ఞానమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



కర్లపాలెం ,మేజర్‌న్యూస్ కర్లపాలెం మండలం పెదగోళ్లపాలెం పంచాయితీలోని యారంవారిపాలెంకు చెందిన వైసీపీ నాయకులు బాబూరావు తల్లి గారు సుజ్ఞానమ్మ గురువారం ఉదయం మృతి చెందారు ఆమె భౌతికకాయానికి శాసనసభ్యులు కోన రఘుపతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ బొమ్మనబోయిన సాంబయ్య ,డీలర్ శ్రీనివాసరావు,ఎల్ఐసి ఏజెంట్ శ్రీనివాసరావు ,వై సిపి మండల అధ్యక్షులు ఏడుకొండలు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్టీఆర్ భవన్‌లో 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి దామచర్ల పూలు చల్లి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శనీయం అన్నారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని దామచర్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, తదితరులు ఉన్నారు.



## తుపాను బాధితులకు అండగా నిలవాలి: సాగర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ దాటిగా నగరం అతలాకుతలం అయ్యింది. ఒంగోలు రాంనగర్ పదవ లైన్‌లో రైల్వే ట్రాక్ సమీపంలో చుట్టూ చల్ల చెట్ల మధ్య చిన్న చిన్న గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారింది. గిరిజన కుటుంబాలు, బాలింతలు పసిపిల్లల తల్లులు చలికి వణుకుతూ తినటానికి ఆహార ధాన్యాలు లేకుండా చిమ్మ చీకట్లో దయనీయ పరిస్థితులు ఉన్న వారి దయనీయ తెలుసుకుని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్‌ని స్పందించి వారి వెంటనే బియ్యం, బాలింతలకు పసిపిల్లలు తల్లులకు రగ్గులు బ్రెడ్డు పాలు అందజేశారు. తుఫాను ప్రభావతి ప్రాంతంలో నిరుపేద కాలనీ గుర్తించి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు తుఫాను బాధితుల పట్ల మెరుగైన సేవలు అందించి ప్రాణ నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డా. బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని అదర్శంగా తీసుకుని భావితరాలు ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం డా. బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక హెచ్.సి.ఎం జూనియర్ కాలేజీ సెంటర్, కోలాస్ హెటల్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి ఓటు హక్కు లేకుండా





చేసిన రోజుల నుంచి రాజ్యాధికారం చేతికందించే రోజుల వరకు వచ్చామంటే అంబేద్కర్ చేసిన కృషి ఫలితమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి లక్ష్మా నాయక్, బి.సి. సంక్షేమ శాఖ అధికారి అంజల, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి ఏ.సునీల్ కన్నా, విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి అర్చన, బి.సి. కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్, డి.టి.సి. ఆర్. సుశీల, మాజీ ఎం.ఎల్.ఏ. ఆదెన్న, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, చప్పిడి వెంగళరావు, బిళ్లా చెన్నయ్య, టి. ఆనంద్ మాదిగ, పత్రా బంగారం, దాసరి శివాజి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను విస్మరిస్తే ప్రభుత్వాలకు పతనం ఖాయం

### తెలంగాణలో పరిస్థితి ఏపీకి తెచ్చుకోవద్దు

### ఏపి దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగులను విస్మరిస్తే ప్రభుత్వాలకు పతనం ఖాయమని, తెలంగాణతో పట్టిన గతే ఆంధ్రప్రదేశ్‌లో పట్టకుండా ఉద్యోగుల సంక్షేమం, భద్రత కోసం పని చేయాలని ఏపి దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను హెచ్చరించారు. బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ఏపీ ప్రభుత్వానికి చురకను అట్టించారు. కేవలం తెలంగాణలో రెండు శాతం ఉద్యోగులు బి.ఆర్.యస్ ప్రభుత్వన్ని తెలంగాణ ఉద్యోగులు వ్యతిరేకించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టిన విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభత్వం గుర్తించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో పూర్తి మెజారిటీ కాంగ్రెస్ సాధించినట్లు వ్యక్తమౌతోందన్నారు. ఉద్యోగులను దూరం చేసుకున్న కెసిఆర్ ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ వారి ప్రయోజనాలు దెబ్బ తీసిన



కెసిఆర్ విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో నిర్బంధ కాండను కొనసాగించిన పాలకులు ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని మరోసారి స్పష్టం అయిందన్నారు. ఇదే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం కాకుండా వై.సి.పి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షే మాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను కోరారు. అంతే కాకుండా 7వ తారీకు అయినా ఇంతవరకు కొన్ని శాఖలా ఉద్యోగులకు జీతాలు రాలేదని సరేండర్ లీవ్, డి.ఏ అరియర్స్, మూడు సంవత్సరాల నుండి మంజూరు కాలేదని జీవిత భీమా( ఏ.పి.జి.యల్.ఐ)క్లెయిములు సరిగా రావడం లేదన్నారు. ఇప్పటికైనా పేదల సంక్షేమం కొరకు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ఏ.పి గౌరవ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహనరెడ్డి ఉద్యోగులకు రావలసిన బకాయలను వెంటనే మంజూరుచేయలని ఈ ప్రభుత్వాన్ని కోరారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం: మస్తానయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు హెచ్‌సిఎం కళాశాల వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్ చీఫ్ మేనేజర్ (యూనియన్ బ్యాంక్) జి.మస్తానయ్య డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి అభివందనం చేస్తూ తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా రిటైర్ చీఫ్ మేనేజర్ (యూనియన్ బ్యాంక్) జి మస్తానయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గేరా అజయ్ బాబు, అంగలకుర్తి ప్రసాద్, ఒంగోలు వసంత్ కుమార్, ఏసుపోగు కోటయ్య, కావూరి వెస్ప, సురేష్, రాంజీ పాల్గొన్నారు.

# అన్నదాత కంట కన్నీరు

**మొదటి పేజీ తరువాయి** రైతులు నష్టపోయారు. నాగులుప్పలపాడు మండల పరిధిలోని 727.05 హెక్టార్లలో మిరప పంట నష్టపోయింది. 701 మంది రైతులు నష్టపోయారు. మద్దిపాడు మండల పరిధిలోని మిరప పంట 109 హెక్టార్లలో దెబ్బతింది, అందులో 2 ఎకరాల్లో టమోట పంట పూర్తిగా నీట మునిగింది. సుమారు 127 మంది నష్టపోయారు. కొత్తపట్నం మండలంలో పుచ్చకాయలు, అరటి తోటలు 8.80 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 6 మంది రైతులు నష్టపోయారు. టంగుటూరు మండల పరిధిలో మిరప, టమోట, బంతితోట, చామదుంప పంటలు సుమారు 56.20 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 69 మంది రైతులు నష్టపోయారు. సింగరాయకొండ మండలంలో మిరప పంట సుమారు 20.82 హెక్టార్లలో దెబ్బతింది. 28 మంది రైతులు నష్టపోయారు. బేస్తవారిపేట మండలంలో అరటి, బొప్పాయి 10 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 55 మంది రైతులు నష్టపోయారు. కంభం మండలంలో అరిటి 10 హెక్టార్లలో పంట దెబ్బతినగా, 15 మంది రైతులు నష్టపోయారు. గిద్దలూరు మండలంలో అరటి 5 హెక్టార్లలో పంట దెబ్బతినగా, 4 మంది రైతులు నష్టపోయారు. దర్శి మండలంలో మిరప, అరిటి పంటలు 31 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. 50 మంది రైతులు నష్టపోయారు. ముండ్లమూరు మండలంలో మిరప పంట 23 హెక్టార్లలో దెబ్బతింది, 40 మంది రైతులు నష్టపోయారు. తాళ్ళూరు మండలంలో మిరప, అరిటి పంటలు 23 హెక్టార్లలో దెబ్బతిన్నాయి, 41 రైతులు నష్టపోయారు. దోర్నాల మండలంలో 5 హెక్టార్లలో అరటి దెబ్బతినగా, 12 మంది రైతులు నష్టపోయారు. యర్రగొండపాలెం మండలంలో అరటి పంట 8 హెక్టార్లలో దెబ్బతిన్నాయి, 15 మంది రైతులు నష్టపోయారు. పుల్లలచెరువు మండలంలో అరిటి, జామ, నిమ్మ పంటలు 5 హెక్టార్లలో దెబ్బతింది. 8 మంది రైతులు నష్టపోయారు. చీమకుర్తి మండల పరిధిలో మిరప, బంతి తోటలు 68.40 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 78 మంది రైతులు నష్టపోయాయి. పొదిలి మండల పరిధిలో 198 హెక్టార్లలో మిరప పంట దెబ్బతింది. 270 మంది రైతులు నష్టపోయారు. కురిచేడు మండల పరిధిలో 118 హెక్టార్లలో టమోట, మిరప పంటలు దెబ్బతిన్నాయి. 179 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. వెలిగండ్ల మండలంలో మిరప 50.84 హెక్టార్లలో పంట దెబ్బతింది. 66 మంది రైతులు నష్టపోయారు. కనిగిరి మండలంలో 25.40 హెక్టార్లలో మిరప, బొప్పాయి, బత్తాయి తోటలు దెబ్బతిన్నాయి. 19 మంది రైతులు నష్టపోయారు. హనుమంతునిపాడు మండలంలో 17 హెక్టార్లలో మిరప పంట దెబ్బతినగా, 15 మంది రైతులు నష్టపోయారు. పొన్నలూరు మండలంలో పరిధిలో 293.60 హెక్టార్లలో మిరప పంట దెబ్బతింది. 318 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. చంద్రశేఖర్ పురం మండలంలో 44 హెక్టార్లలో మిరప, బంతి తోటలు దెబ్బతినగా,38 మంది రైతులు నష్టపోయారు. పెదచెర్లో పల్లి మండలంలో 125 హెక్టార్లలో మిరప పంట దెబ్బతింది. 157 మంది రైతులు నష్టపోయారు. పామూరు మండలంలో దానిమ్మ, మిరప పంటలు 76.70 హెక్టార్లలో 69 మంది రైతులు నష్టపోయారు. మిచౌంగ్ తుఫాన్ దాటికి ప్రకాశం జిల్లావ్యాప్తంగా 2580.48 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 2883 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికార గణంకాలు చెబుతున్నాయి.

# నష్టపోయిన రైతులను ఆదుకోండి

**మొదటి పేజీ తరువాయి** అంతరాయం ఏర్పడగా వెంటనే సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు. నీరు నిలిచిన చోట పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టామని, ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి ఒక్కో కుటుంబానికి రూ.2500ల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.

### నాగులుప్పలపాడులో పంటల పరిశీలన

అనంతరం నాగులుప్పలపాడులో దెబ్బతిన్న పంటలను కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న మిరప, పొగాకు, జొన్న, మినుము రైతులతో ఆయన మాట్లాడారు. పొలాల నుంచి నీళ్లు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో మొక్కలు తిరిగి కోలుకునే పరిస్థితి లేదని రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పొలాలకు ప్రధాన నీటి వనరుగా ఉన్న గుండ్లకమ్మ కాలువలో పిచ్చి మొక్కలు పెరగడం వలన ప్రవాహ వేగం తగ్గిపోవడంతో చివరి భూములకు నీరు అందడం



లేదని రైతులు చెప్పగా, ఆ కాలువను కలెక్టర్ పరిశీలించారు. నాగులుప్పలపాడులో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలాగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, తహశీల్దార్ సుజన్ కుమార్, ఏ.ఓ. వెంకటరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# బాబా సాహెబ్ అమర్ రహే : కోన రఘుపతి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాబా సాహెబ్ అమర్ రహే అనే ప్రసిద్ధ నినాదం స్ఫూర్తికి అనుగుణంగా అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూల దండలతో నివాళులు అర్పించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి. ఈ కార్యక్రమంలో కోన రఘుపతి మాట్లాడుతూ బాబాసాహెబ్ గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిసెంబరు 6, 1956లో కన్నుమూశారు. ఆయన వర్ధంతిని ఏటా జరుపుకుంటున్నామని దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారని రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమని తెలిపారు. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి,జాతీయోద్యంలో దళితనాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు,తత్వశాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగిడు, రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆయన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని అన్నారు. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురయి, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి బాబాసాహెబ్ అంబేద్కర్. అంబేద్కర్ జీవితకాలం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు పాటుపడ్డారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు. విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు,జిల్లా పార్టీ ఆఫీస్ మేనేజర్ రంగయ్య, చింతల రాజశేఖర్, జోగి రాజా, కేథరిన్ రాజు, నర్రావుల వెంకట్రావు, అంచిపోగిల రాజు , ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ పటమునకు పూలదండ వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలరాజు, కార్తీక్, వెంకటేశ్వర్లు, పిడి ఇతర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: డా.బి.ఆర్.అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, కలెక్టరేట్ ఏ.ఓ గోపి కృష్ణ,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్: వేగేశన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాపట్ల పెదనందిపాడు ఫ్లైఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో నివాళులు అర్పించిన నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈరోజు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కారుమూరి ఆంజనేష్,కొట్రా మని, దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ యారం వనజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు శ్రీనివాసరావు,జమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలి : ఎస్పి వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి జిల్లా ఎస్పి పూలమాల వేసి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్న వయసు నుంచి ఎంతగానో శ్రమించి, ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ కష్టపడి చదివి అనేక డిగ్రీలు పూర్తి చేసిన అపరిమేదవి. దీన జనరొద్ధణకు, అస్పృశ్యత నిర్మూలనకు, అంటరానితనం నిర్మూలించడానికి, సమాజంలో ప్రజల మధ్య ఐక్యత తీసుకురావడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ పి.మహేష్, ఏ.ఆర్.డి.ఎస్.పి ఏమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథ రావు, వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, హోమ్ గార్డ్స్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



రేపల్లె , మేజర్‌న్యూస్:ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం నేడు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి పురస్కరించుకొని మండల పరిధిలోని పిరాటలంక గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ఒక పేద దళిత కుటుంబంలో జన్మించి దేశ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహనీయుల జీవితాల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా పొందాలన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ గా జీవిస్తున్నాడంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్, నియోజకవర్గం సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు గరికిపాటి బానుకోటి, సర్పంచ్ లు దారం విజయ్, మాతంగి రవి,ఉప సర్పంచ్ తానంకి కోటేశ్వరరావు వైఎస్ఆర్ పార్టీ నాయకులు గొట్టిపాటి దేవర్ధనరావు, తానంకి ప్రకాశం బాబు, ఆనందరావు, అంబటి రవిబాబు, కనపర్తి వీరస్వామి, అంబటి పసిబాబు, చాట్రగడ్డ ప్రమోద్, మాస్టర్ రాజభూషణం, మేకతోటి కిరణ్ బాబు పాల్గొన్నారు.

## దర్శిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దర్శి పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బహుముఖ మేధావిని, ఆయన సారధ్యంలో భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని ఆయన పొందుపరిచిన రాజ్యాంగంలోనే భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రజాస్వామ్య దేశంగా మన జాలుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన నాయకులు ప్రతాప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రఘురాం రెడ్డి, కరీం తదితరు నాయకులు పాల్గొన్నారు.

## సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్ - కార్పొరేటర్ మస్తానమ్మ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పేర్నమిట్ట భారతదేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన సాంఘిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఒంగోలు కార్పొరేషన్ 42వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ పేర్కొన్నారు. పేర్నమిట్ట గ్రామంలోని శాంతినగర్ కాలనీ అంబేద్కర్ గ్రంథాలయంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రంథాలయ ప్రతినిధి డాక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వం వహించగా మస్తానమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుడు నూకతోటి. ఈశ్వరరావు, అంబేద్కర్ స్మృతివనం ప్రతినిధి డోలా బుజ్జి, స్థానికులు ఎన్.వెంకట రావు, నూకయ్య, సాయి, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



రేపల్లె మేజర్‌న్యూస్: ప్రపంచం గర్వించదగిన వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జి.పి. రామారావు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా రేపల్లె టీడీపీ కార్యాలయంలో అంబే ద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి.వి నాగేశ్వరరావు,ఆలూరి డేనియ ల్,తాడిపర్తి మల్లిఖార్జునరావు,తంగెళ్లమూడి పోతురాజు,దాసరి అమర నాథ్,బొర్రా సూర్యరాజ్,ఆలూరి సురేష్,బద్దెల సాయి గోపి,వర్రెశివరామకృష్ణ పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 8 నుండి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ నాగమల్లేశ్వరమ్మ పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రేపల్లె తాలూకా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అంగన్వాడి కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎఐటియుసి నాయకులు పి. నాగాంజనేయులు, బండారు శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాస రావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు దుర్గ, శ్రీలేఖ, విజయ, ఉమా, అనుషా, నాగలక్ష్మి, వరలక్ష్మి, తులసి, క్రీస్తు దానమ్మ, నాంచారమ్మ, సబీనా పాల్గొన్నారు.

## ఎలాంటి ఆపదలో అయినా ముందు స్పందించి ఆదుకునేది ఎర్రసీలువే: శ్రీధర్ రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: విపత్తుల సమయంలో ముందుగా స్పందించి చేయూతనందించేది రెడ్ క్రాస్ మాత్రమే తుఫాను లో, వరదల్లో, అగ్నిప్రమాదాల్లో ముందుండి వెంటనే.బాధితులకు స్వాంతన కలిగించి మీకు మేమున్నామనే భరోసా ఇచ్చేది రెడ్ క్రాస్ మాత్రమే అని రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీధర రెడ్డి అన్నారు.మిచౌంగ్ తుఫాన్ బాధితులకు సహాయ పునరావాస కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల అడవి పల్లె పాలెం సముద్రతీర ప్రాంతంలో తుఫాన్ ముప్పు వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు, కిచెన్ కిట్లు,హైజీన్ కిట్లు,బిస్కెట్లు అందించి, శిధిలమైన గుడిసెల పై స్వయంగా టార్పాలిన్ పట్టాలు కప్పి గ్రామస్థుల మన్ననలు అందుకున్నారు.రెడ్ క్రాస్ బాపట్ల జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు, ప్రకాశం జిల్లా ఛైర్మన్ ప్రకాశ బాబు,కోశాధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు యుండి సాదిక్, టి. ప్రసాదరెడ్డి, రమణ బాబు, యువ దళ్ కార్యకర్తలు బాలకృష్ణ, సంగాని ఏడుకొండలు గ్రామ రెవిన్యూ అధికారి కరిముల్లా, గ్రామ పెద్దలు సూరి బాబు, అప్పారావు, సచివాలయం సిబ్బంది వైద్య ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో మిచౌంగ్ తూఫాన్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుఫాన్ కారణంగా ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. విపరీతంగా వీచిన గాలులతో చెట్లు విరిగి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్‌లపై పడటంతో సరఫరా నిలిచిపోయింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద విద్యుత్ స్థంభాలు విరిగి పోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య విద్యుత్ శాఖ, మున్సిపల్ సిబ్బందితో విద్యుత్ పనులను యుద్ధ ప్రతి పదికన దగ్గరుండి చేయించారు. ఎట్టకేలకు విద్యుత్ సరఫరాను పునాది రుద్దరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు నక్క రంగా, ఇత్తడి దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్ట పరిహారం అందచేయాలనీ ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కోరారు. రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులును ఆదుకోవాలని ఆయన కోరారు. దర్శి మండలం రామచంద్రాపురం గ్రామంలో కోతకు వచ్చిన వరి పైరును బుధవారం పరిశీలించారు. ఆ గ్రామానికి చెందిన మారెళ్ల శ్రీను, రాజమహేంద్రపు పిచ్చయ్య, శ్రీను, బుదంగుంట్ల లక్ష్మయ్యల పొలాలు పూర్తిగా నేలమట్టం నెల మట్టం అయ్యాయి. రెండు మూడు రోజుల్లో కోతకు వచ్చే దశలో పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది అని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో నష్టం అంచనా వేయించి రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని తెలుగు దేశం పార్టీ తరుపున డిమాండ్ చెస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రైతులను ఖచ్చితంగా ప్రభుత్వం ఆదుకుంటుంది: జిల్లా కలెక్టర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తుపాను ప్రభావంతో అధికంగా దెబ్బతిన్న కర్లపాలెం మండలంలోని సమ్మె టవారి పాలెం ,కొత్తనందాయపాలెం ,యాజలి బుద్దాం గ్రామాలలో జిల్లా కలెక్టర్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. యాజలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితు లతో ఆయన మాట్లాడారు. వారి యోగక్షేమాలలు, కేంద్రాల అందుతున్న భోజన వసతి, సదుపాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. యాజలి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న 350 మందికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. 168 కుటుంబాలకు పరిహారం నగదు రూ.2,500లతోపాటు నిత్యావసర సరుకులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు బాపట్లలో నష్టం అంచనాలపై చేపట్టిన పంటల సర్వే శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతితో కలిసి ఆయన రెండు గ్రామాలలో పర్యటించారు. బాపట్ల మండలం పేరలి గ్రామం వద్ద మంగళవారం రాత్రి 8 గంటలకు తుపాను తీరం దాటిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఆయన ప్రకటించారు. ముందస్తు ప్రణాళిక, జాగ్రత్త చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగామన్నారు. 24 గంటల్లోగానే విద్యుత్ పునరుద్ధరించామన్నారు. రహదారులలో ప్రయాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. బాపట్ల జిల్లాలో వరి పంట నీట మునగడంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. సుమారుగా 78 వేల హెక్టార్లలో పంటలు నీట మునిగి ఉంటాయని అంచనా వేశామన్నారు. 74 పునరావాస కేంద్రాలలో నాలుగువేల మందికి ఆశ్రయం కల్పించామన్నారు. 32 గృహాలు దెబ్బతిన్నట్లు అధికారుల నుంచి సమాచారం వచ్చిందన్నారు. ఐదు రకాల నిత్యవసర సరుకులు బాధిత కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సహాయం అందిస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తెలిపారు. తుపాను ప్రభావంతో మూడు రోజులుగా ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడినప్ప టికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ముందస్తు చర్యలతో భారీ నష్టాన్ని తగ్గించ కలిగినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. మూడు రోజులపాటు నిరంతరం యంత్రాంగం పనిచేస్తుందన్నారు. పంట నష్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాల్సి ఉందన్నారు. ఎక్కడ లేని విధంగా ప్రభుత్వం మెరుగైన సాయం అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కర్లపాలెం మండలంలో ధాన్యం, మిర్చి, మినుము, వేరుశనగ పంటలకు అపార నష్టం వాటిల్లిందన్నారు.ఆయన వెంట ఆర్డీవో జి రవీందర్ వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మోపిదేవి పర్యటన రైతులకు భరోసా



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు భరోసాని ఇచ్చారు బుధవారం రేపల్లె నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ముంపుకు గురైన వరి పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతులకు ఎలాంటి చిన్న సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించడంలో ఎక్కడ ఎనకడిగేసే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆరు కాలం పండించిన పంట నోటికి రాకుండా నీటి పాలవుతుందని గ్రహించిన ముఖ్యమంత్రి ముందుగానే వ్యవసాయ రంగానికి ప్రత్యేకమైన నిధులను ఏర్పాటు చేశారని ఎంపీ తెలిపారు. పంట నష్ట పరిహార ప్రక్రియ కూడా ప్రారంభిస్తారని నష్టపోయిన రైతుకు పరిహారం అందుతుందని రాజకీయాలకు అతీతంగా పరిపాలన సాగిస్తున్నాం కనుక రైతులు కూడా ఎలాంటి సందేహం పడనవసరం లేదని నష్టపోయిన ప్రతి రైతు ప్రభుత్వం నుంచి అందించే పరిహారం అందుకుంటారని ఆయన తెలిపారు అధికారులు కూడా ప్రతి రైతును తమ పొలం వద్దకు పిలుసుకొని ఎంతవరకు నష్టం జరిగిందో వారి ముందే అంచనా వేస్తారని ఎంపీ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, గరికపాటి బానుకోటి,సర్పంచ్ లు దారం విజయ్,మాతంగి రవి,కనపర్తి రవి కిరణ్, గంగాధర రావు,వడ్డీ శ్రీనివాసరావు, కాగితాల హనుమ,ఇంఛార్జి ఆర్.ఐ రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయకులు లావణ్య వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగు రైతుకు ఎకరాకు రూ. 25వేలు ఇవ్వాలి



భట్టిప్రోలు,మేజర్న్యూస్: మిచౌంగు తుఫానుకు నష్టపోయిన రైతులకు వాణిజ్య పంటలకు 50 వేలు దాన్యంకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి . జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ మిచౌంగ్ తుపాను వలన జిల్లా లో పంట పొలాలు నీట మునిగాయని వాణిజ్య పంటలకు రూ 50 వేలు,ధాన్యంకు రూ25 వేలు చొప్పున రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ)బాపట్ల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు.బుధవారం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వాణిజ్య పంటలైన అరటి పసుపు మొక్కజొన్న బొబ్బాయి లతోపాటు వరి పంటలు కొన్నిచోట్ల నేల కొరిగి మరికొన్ని చోట్ల నీట మునిగాయని పేర్కొన్నారు.అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేసి ఆమేరకు నష్ట పరిహారం కై ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు.అదేవిధంగా పాడైన పంటలను తీసేసి ప్రత్యామ్నాయ పంటలను రైతులు వేసేటప్పుడు విత్తనాలు ఎరువులు తదితర వాటిని సబ్సిడీ లో అందజేయాలని ఆయన పేర్కొన్నారు.అనేక గ్రామాలలో మురుగు కాల్వల్లో పూడిక తీయకపోవడంతో రహదారులపైన ఇళ్లలోకి మురుగు నీరు చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మిచౌంగ్ తుఫానుకు నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి ఆదుకోవాలని కోరారు. తుఫాన్ కు నష్టపోయిన రైతులకు మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలకు భరోసా కల్పించేందుకు బాధిత ప్రాంతాలలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రులు పర్యటించాలని రమేష్ రాంజీ విజ్ఞప్తి చేశారు.

## రైతన్నలను ఆదుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు యూత్ డిమాండ్ చేశారు. దర్శి నియోజకవర్గ నాయకులు నాగరాజు ఆదేశాల మేరకు షేక్ ఇర్షాద్ ఆధ్వర్యంలో భోదనంపాడు, పోతవరం, తానంచింతల గ్రామాల్లో పర్యటించి తుఫాన్ ప్రభావంతో నష్టపో యిన కంది, పొగాకు, మిరప తోటలను పరిశీలించారు. ఎంతోమంది రైతులు నష్టపోయారని, ప్రభుత్వం వారికి తక్షణమే నష్టపరిహారం చెల్లించి కర్షకులను ఆదుకో వాలని జనసైనికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ, అజయ్, అంజి, సుబ్బారావు, సుబ్బు, ప్రభు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలలో జాగ్రత్తలు పాటించాలి

దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా ఉద్యాన పంటలలో తగు జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన అధికారి యం.రవి వెంకన్న బాబు కోరారు. మండలంలోని బొట్లపాలెం, చెరువుకొమ్ముపాలెం, పోతకమూరు, లింగాలపాడు, బసిరెడ్డి పాలెం, తూర్పు వెంకటపురం గ్రామంలో తూఫాన్ దాటికి దెబ్బతిన్న మిరప పంటను పరిశీలించారు. పొలంలో నిలబడిన నీళ్లను సాల్లు ద్వారా బయట కు పంపించాలని కోరారు. అదే విధంగా తాళ్లూరు మండలంలోని శివరామపురం, బొద్దికూర పాడు, రామ భద్ర పురం, నాగంబోట్ల పాలెంలోని అరటి తోటలను పరిశీలిం చారు. వర్షం ఆగిన వెంటనే 19:19:19లేదా 13:0:45లేక యూరియా వంటి పోషకాలును పంటపై పిచికారీ చేయవలెనని కోరా రు. పొలం లో నీరు నిల్వ ఉండుట వలన ఎండు తెగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కా ర్యక్రమంలోరైతులు, వి.ఎ.ఎలు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేస్తాం: మోపిదేవి



నగరం, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫానులో పంట నష్టపోయిన రైతాంగానికి నూరుశాతం న్యాయం చేస్తామని, అందరికీ పంట నష్టం అందిస్తామని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని సజ్జావారిపాలెం, ఈదుపల్లి, సిరిపూడి, చినమట్లపూడి తదితర గ్రామాల్లోని దెబ్బతిన్న వరి పంటను రాజ్యసభ సభ్యుడు మోపిదేవి పరిశీలించారు. పొలంలో వరద నీరు నిల్వలేకుండా బయటికి పంపాలని, ఎక్కడైనా డ్రెయినేజి సమస్య ఉంటే ఆయా రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలంటూ వ్యవసాయ శాఖాధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారి సైదా నాయక్, మండల తహశీల్దారు ఎం. ప్రమీల, మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బా బు, ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్, ఎఇఓ కె. నాగశ్రీనివాసరావు, ఇఓ పిఆర్&ఆర్‌డి ఆశాజ్యోతి, వైకాపా నాయకులు నిజాంపట్నం కోటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చింతల పవన్‌కుమార్, ఇంకొల్లు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, బీజేపీ రేపల్లె నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా 11 జిల్లాలోని రైతాంగానికి తుఫాను కారణంగా తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. రైతులు ఎకరాకు సుమారు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వెంటనే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. వరిలో తేమ శాతాన్ని పరిగణనలోకి తీసికోకుండా, వరిలో మొలకలు వచ్చినా, రంగు మారినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతుల ఇక్కట్లకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

## ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి

**మాజీ మంత్రి ఆనంద్ బాబు**



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల నేలకొరిగిన వరి పంట పొలాలను,తడిసిన ధాన్యాన్ని మాజీమంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూరైతులు తుఫాను బారిన పడటాని కిరాష్ట్ర ప్రభుత్వమే కారణమని గత మూడు నాలుగు రోజులుగా ఈ రాష్ట్రాన్ని ఆతలాకుతలం చేస్తున్న మిచౌంగ్ తుఫాను బీభత్సానికి ముఖ్యంగా డెల్టా రైతాంగం,రైతులు, కౌలు రైతులు పడుతున్న బాధలు వర్ణనతీతం అన్నారు.ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అని మా ప్రభుత్వ హాయంలో నారా చంద్రబాబునాయుడు రైతుల ఇబ్బంది పడకూడదని చెప్పి, పట్టిసీమ ద్వారా నీళ్లు అందించి డెల్టా రైతాంగాన్ని ఆదుకున్నారని ఈ ప్రభుత్వం పట్టిసీమను పూర్తిగా పడుకోబెట్టి నీళ్లు ఇవ్వకుండా ఖరీఫ్ సాగుఆలస్యం చేసిందన్నారు. పది రోజులు ఆలస్యంగా పట్టిసీమ ద్వారా సాగునీరు విడుదల చేశారు.అదే నీళ్లు గనక ముందుగ ఇచ్చినట్లయితే ఈరోజు ఈ తుఫాన్ నుంచి ప్రతి ఒక్క రైతు విపత్తు నుంచితప్పించుకునే వాళ్ళన్నారు. వేమూరు నియోజకవర్గంలో 96 వేల యకరాలు వరి పంట సాగు అవుతుందన్నారు.అందులో కేవలం 10 శాతం మాత్రమే పంట చేతికి వచ్చింది. మిగిలిన 86 వేల యకరాల్లో కొంత కోత కోసి ఓదెల మీద ఉంది, కొంత వడ్లు కల్లాల మీద ఆరబోశారు, మిగతాది కోయకుండా అలాగే నీట మునిగి ఉందన్నారు.ఇప్పటికి నాలుగు రోజులు పంట నీట మునిగి ఉంది అది ఎందుకు పనికి రాకుండా పోతుందన్నారు. కొల్లూరు,రేపల్లె డివిజన్లో మొత్తం ఆరు డ్రైన్లు ఉన్నాయి. వ్యవసాయ పనులు మొదలుపెట్టకు ముందే డ్రైన్ లలో తూటి కాడ మొత్తం తొలగించాలి.కాని వైసీపీ నాయకులు బిల్లులు అయితే చేయించుకున్నారు కానీ ఎక్కడ కూడా ఆ పనులు చేసినట్లు కనిపించట్లేదు.డ్రైన్ ల వ్యవస్థ బాగుండపోయేసరికి ఎక్కడ నీరు అక్కడే పొలాల్లోనే నిల్వఉండి పంట మునిగి పోయే పరిస్థితికి దారి తీసింద న్నారు నష్టపోయిన రైతన్న ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆనంద్ బాబు డిమాండ్ చేశారు ఆయనతో పాటు పార్టీ నాయకులు మైనేని, మురళీకృష్ణ,డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాదు,జనసేన పార్టీ నాయకులు ఉసా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీక్షణా సమావేశంలో తుఫాన్ ప్రభావిత నష్టాన్ని సీఎం కు తెలిపిన కలెక్టర్





బాపట్ల,మేజర్‌న్యూస్: తూఫాన్ ప్రభావంతో బాపట్ల జిల్లాలో వరి పంట అధికంగా నీట మునిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. తుపాను నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. ముందుగా జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర ముఖ్య మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుపాను ప్రభావం ఉన్నప్పటికీ జిల్లాలో భారీ నష్టం జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. 25 మండలాలలో వర్షం కురిసిం దని, 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిం దన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. కేవలం రెండోచోట్ల చిన్న ప్రమాదాలు జరిగాయని, రెండు గోడలు కూలి నాలుగు గొర్రెలు చనిపోయాయన్నారు. 32 ఇళ్లు దెబ్బ తిన్నాయని, 37 గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరా యం కలిగిందన్నారు. 350 స్తంభాలు పడిపోయా యని, రాత్రి రెండున్నర గంటల వరకు విద్యుత్ శాఖ అధికారులు రోడ్లమీదనే ఉండి విద్యుత్ సరఫరా చేసినట్లు వివరించారు. ప్రస్తుతం 90 శాతంగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం చామన్నారు. పర్చూరు సబ్ స్టేషన్ దెబ్బతినడ ంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన పనులు జరుగుతున్నాయన్నారు. అధికంగా సూర్యలంక, ఓడరేవు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. జిల్లాలో 74 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1,319 మందికి ఆశ్రయం కల్పించామని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. 2,500 మందికి భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నామని, బుధవారం సాయంత్రానికి వారిని ఇళ్లకు పంపుతామన్నారు. పునరావాస కేంద్రాల నుంచి వెళ్తున్న వారికి ప్రభుత్వం నిర్దేశించినట్లు ఐదు వస్తువులు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. 70 వేల హెక్టార్లలో ధాన్యం నీట మునిగిందని, పొలాల్లో నీరు నిల్వ లేకుండా దిగువకు పంపే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా ఈ పనులు చేపట్టామన్నారు. ప్రతి మండలానికి ప్రొక్లైన్లు, జెసిబి యంత్రాలు ఏర్పాటు చేసుకోవాల ని సూచించామని, రూ. 25 లక్షలు నిధులు ఇచ్చామన్నారు. బాపట్లలో అధికంగా పండే ధాన్యం, శనగ, అరటి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంటల నష్టం అంచనాల సర్వే పనులు మొదలయ్యాయన్నారు. కారం చేడు, మార్టూరు, పర్చూరు మండలాలలో పంట కాలువల ద్వారా రహదారులకు అంతరాయం ఏర్పడగా వాటిని పునరుద్ధరించా మన్నారు. తీర ప్రాంతంలో వలలు, బోట్లు దెబ్బతి న్నాయన్నారు. ఇప్పటికే 93 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. గేదెలకు అంటూ వ్యాధులు రాకుండా టీకాల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభిం చామన్నారు. తుపాను నష్టంపై మూడు రోజుల్లో అంచనాల సర్వే పూర్తి చేసి నివేదిక పంపుతా మన్నారు.వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వోట పి వెంకట రమణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేసే ప్రభుత్వం వైసీపీ



రేపల్లె, మేజర్‌న్యూస్: నిరంతరం పేదల సంక్షేమం కోసమే ఆలోచన చేస్తూ వారి జీవన విధానాన్ని ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారా వు అన్నారు. బుధవారం రేపల్లె పట్టణం 23 వ వార్డ్ లో లాల్ బహదూర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ సహాయక శిబిరం లో ఉన్న 240 మంది బాధిత కుటుంబా లకు కావలిసిన 25 కిలోల బియ్యము, 2500 ఆర్థిక సహాయము కూరగాయలు, కందిపప్పు ఆయిల్ ప్యాకెట్స్ తదితర నిత్య అవసర సరుకు లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాంటి పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఫోటోల కు ఫోజులు ఇచ్చుకుంటూ తిరిగేవారని ప్రస్తుతం జగన్ అన్న ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఉన్న ప్రతి ఒక్కరికి మంచి సదుపాయాలు కల్పించి తిరిగి వారి కుటుంబాలకు వెళ్లేందుకు వారికి కావలసిన ఆర్థిక సహకారం నిత్యవసర సరుకులు అందించడం గర్వించదగిన విషయం అన్నారు. ఈ విధంగా బాధితులకు అందించడం గతంలో ఎన్నడు చూడలేదని ప్రస్తుతం తుఫాను తగ్గిన వెంటనే బాధితులకు సహాయం అందించడం బాధితుల పక్షాన అధికార పక్షం అండగా ఉండటమే అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి,మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ,వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కౌన్సిలర్ లు తులసి దుర్గాప్రసాద్,బేతపూడి కోటేశ్వరరావు, తహశీల్దార్ మల్లిఖార్జున రావు,మున్సిపల్ కమిష నర్ విజయ సారథి,తదితరులు పాల్గొన్నారు.

**మోపిదేవి కి బాధితులు కృతజ్ఞతలు**

తుఫాను ప్రభావం నియోజకవర్గం పై ఎక్కువ పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణా రావు అధికారులను అప్రమత్తం చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలను ముమ్మరం చేసారు జగనన్న ఆదేశాల మేరకు క్షణాల్లోనే రేపల్లె నియోజకవర్గం అంతా అన్ని సహాయక శిబిరాలలో వేగముగా సహాయక చర్యలు కొనసాగే విధంగా అధికారులు ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలా కంటికి రెప్పలా కాపుడుతూ ఎల్లప్పుడూ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటు తుఫాను పోయిన వెంటనే ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందించి మా కష్టాలలో పాలుపంచు కుంటున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావుకు రుణపడి ఉంటామని బాధిత ప్రజలు తెలిపారు.

# కాలువ గట్టు వదలని వైసీపీ: వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్:జిల్లెళ్ళమూడి గ్రామం, నల్లమడ వాగు తుఫాను కారణంగా ఉదృతంగా ప్రవహించడంతో నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలసి పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమడ వాగు గట్టు తెగి పంట పొలాల లోకి నీరు ప్రవహించటం తో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.వాగు వద్ద వున్న మట్టిని అక్రమంగా త్రవ్వకొని అమ్ముకోవడం వలన నేడు రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంట రైతుకు నేడు అందని పరిస్థితి నెలకొన్నదని అన్నారు.తుఫాను కారణంగా కొంతమేర పంట నష్టం జరిగితే వాగులు వద్ద ఉన్న మట్టి అమ్ముకోవడం వల్లనే పంటలు మునిగి పోతు న్నాయన్నారు.వైసీపీ పెద్దలు సహకారంతో కోన రఘుపతి అండదండలతో అక్రమంగా మట్టిని తవ్వారని రైతులు వాపోయా రన్నారు.ఈరోజు రైతులు నష్టపోయారు అంటే దానికి వైసిపి పెద్దలు, ఎమ్మెల్యే కోన రఘుపతి కారణం అన్నారు.డ్రైన్ కు వున్నా షట్టర్లు మరమ్మత్తులు చేయకపోవడం వలన పంట పొలంలోకి నీరు ప్రవహిం చి రైతులు తీవ్రంగా నష్టపోయారు.వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి ఒక్క కాల్వ కూడా మరమ్మతులు చేయలేదన్నారు.అనంతరం ఆర్డీఓ తో ఫోన్ లో మాట్లాడి అక్కడ నెలకొన్న పరిస్థితి ని వివరించి వెంటనే స్పందించి వాగు తెగిపోకుండ చర్యలు చేపట్టి రైతులకు వున్న సమస్యను పరిష్కరించాలని అన్నారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రాగానే రైతులకు పెద్దపీట వేసి రైతుల సమస్యలన్నీ పరిష్కరి ంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి: గొట్టిపాటి



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మిచంగు తుఫాన్ తో మండలంలో నష్టపోయిన పంటలను స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కొమ్మలపాడు లో పరిశీలించారు తుఫాను కు దెబ్బతిన్న మిర్చి పొగాకు మొక్కజొన్న అరటి పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు మిచంగు తుఫాను బాపట్ల దగ్గర తీరం దాటడంతో పంట నష్టం ఎక్కు వగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు కొమ్మలపాడు లో పంట పొలా లను పరిశీలించిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి కవులు 30 నుంచి 50 వేల రూపాయలు చెల్లించి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభు త్వం తక్షణ సాయం అందించి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు పచ్చిమిర్చికి రేటు లేకపోవడంతో ఎక్కువమంది రైతులు మిర్చి కోయకుండా ఉండడంతో నష్టం అపారంగా జరిగిందని అన్నారు అనంతరం నీట మునిగిన నేలకొరిగిన వర్షంలో మునిగిపోయిన మొక్కజొన్న అరటి మినుము శనగ పంటలను పరిశీలించారు ఈక్రాప్ చేసిన చేయకపోయినా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నష్టపోయిన రైతులను గుర్తించి రైతులకు సాయం అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని లావణ్య కు ఆయన సూచించారు కొంతమంది రైతులు ఈ క్రాప్ చేయిం చుకోలేదని ఆ సమయంలో సర్వర్ బిజీగా ఉండటం కొన్నిచోట్ల రాజకీ య కారణాల వల్ల కూడా ఈ క్రోప్ నమోదులో అన్యాయం జరిగిందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన ఫోన్లో రెవెన్యూ అధికారులతో పంట నష్ట వివరాలను తెలియజేశారు బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మాట్లాడుతూ గత సంవత్సరం పంట వేయని వారికి నష్టపరిహారం అందిందని పంట వేసిన వారికి నష్ట పరిహారం అందలేదని వాపోయారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడు తూ అధికా రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే రైతులకు కౌలు రైతులకు న్యాయం జరుగుతుంది అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో కొమ్మల పాడు మక్కెన వారి పాలెం చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







# పంట దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

త్వరితగతిన పంట గణన చేపట్టాలి

నేటికీ అందని గత ఏడాది నష్టపరిహారం

పంటల నమోదు పారదర్శకంగా జరగాలి

నష్టపోయిన ప్రతి ఎకరా నమోదు కావాలి

శనగ విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలి

తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి మేజర్ న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంతమాగులూరు అద్దంకి మండలాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం పర్యటించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న మిర్చి, అరటి, బంతిపూల తోటలు, సెనగ, పొగాకు, మొక్కజొన్న పంటలను ఆయన మండల అధికారులతో కలసి పరిశీలించారు. దెబ్బతిన్న ప్రతి ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, పంట గణన త్వరితగతిన చేపట్టి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పంటలు చేతికి అంది వచ్చే సమయంలో తుఫాను బీభత్సంతో ఈదురు గాలుల వలన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పొగాకు అరటి బొప్పాయి తదితర వాణిజ్య పంటలు సుమారు 45 వేల ఎకరాలలో పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారని అన్నారు. మిర్చి పంటకు సరైన ధర లేకపోవడంతో కాయలు కోయకపోవడం, అకాల వర్షం రావడంతో పూర్తిగా చెట్లు కూకటివేలతో నేలమట్టం అయ్యాయన్నారు. బంతిపూల తోటలు చేతికందకుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పంగులూరు, బల్లికురవ, కొరిసపాడు, అద్దంకి మండలాల్లో శనగ విత్తడం ఇటీవల జరిగిందని సుమారు 15 వేల ఎకరాలకు పైగా పంట నేటిలో మునిగి దెబ్బ తిందని అన్నారు. అరటి, బొప్పాయి, మిర్చి పంట లకు, పూల తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి, మొక్కజొన్న, పొగాకు, మినుము పంటలకు 50 వేలు, సెనగ కంది పంటలకు 20 వేల చొప్పున సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షం కారణంగా దాదాపు 100 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోందన్నారు. గత ఏడాది వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందలేదని, వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు పట్టణ సరఫరా కూడా నిలిపివేయడం జరిగిందన్నారు. ఫలితంగా రైతులు ఒక్కొక్క పట్టా పదివేల రూపాయలు పెట్టి కొనాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా మార్క్ఫెడ్ అధికారులు పట్టలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

**పంటల నమోదు పారదర్శకంగా చేపట్టాలి...**

తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు ఈ క్రాప్ నమోదును పారదర్శకంగా చేపట్టాలని, లక్షల రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా, ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా నష్టపోయిన ప్రతి రైతు పేరు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. శనగ విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని కోరారు. సంతమాగులూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో కొంతమందికి ఈ క్రాఫ్ నమోదు చేసి మరికొందరికి ఉద్దేశపూర్వకంగా సాంకేతిక సమస్యలు అంటూ నమోదు చేయకపోవడం సమంజసం కాదన్నారు. రైతుల పట్ల రాజకీయాలు చేయటం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే హితవు పలికారు. దెబ్బతిన్న ప్రతి ఎకరా పంట నమోదు చేయాలని, నమోదులో ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## రైతులకు పరిహారం ఇవ్వాలి: మాజీ ఎమ్మెల్యే ఉగ్ర





**మాజీ ఎమ్యెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ రైతులను కోలుకోలేని దెబ్బతీసిందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. కనిగిరి మండలం మండాదివారిపల్లిలో వరి, మిరప, మినుము పంటలను పరిశీలించారు. అలాగే వెలిగండ్ల మండలం పద్మాపురం, మరపగుంట్ల గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న మిరప, వరి పంట పొలాలను టీడీపీ నేతలుతో కలసి పరిశీలించారు.ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి సరైన వర్షాలు లేకపోవడంతో తీవ్ర కరవు ఏర్పడినా రైతులు అతికష్టం మీద పంటలు వేశారని అన్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కనిగిరి నియోజకవర్గంలో పంటలు నీట మునిగిపోయాయన్నారు. కోతకు వచ్చిన వరి పంట నీట మునిగిపోయిందన్నారు. మిరప పంట పూర్తిగా దెబ్బ తిన్నదన్నారు. దెబ్బతిన్న ప్రతి పొలానికి అధికారులు వెళ్లి నష్టం వివరాలను సేకరించాలన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం త్వరితగతిన అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,పిచ్చాల శ్రీనివాసులురెడ్డి ,టీడిపి రైతు సంఘం అధ్యక్షులు కె.ఇంద్రభూపాల్ రెడ్డి, టీడిపి నాయకులు షేక్ షరీఫ్, ఒంగోలు శ్రీను, జి.రమేష్ తదితరులు ఉన్నారు.

## తుఫానుకు నేల పాలైన వరి

**వ్యవసాయ రైతులు, అధికారులతో పంట పొలాలను సందర్శించిన మంత్రి సురేష్**



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ ప్రధాన కాలువ కింద ఆయకట్టులో సాగర్ నీరు లేకున్నా విద్యుత్తు బోరు బావుల కింద తిండి గింజల కోసం మండలంలోని గొల్లపల్లి వెల్లంపల్లి విశ్వనాధపురం గణపవరం సోమేపల్లి మేడపి రాజుపాలెం త్రిపురాంతకం మరికొన్ని గ్రామాల్లో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి సాగు చేసి కొత దశలో ఉన్న వరి పంట రెండు రోజులుగా కురిసిన తుఫాను వర్షానికి నేలమట్టం అయిపోయి రైతులను తీవ్రంగా నట్టేట ముంచేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బుధవారం గొల్లపల్లె పంట పొలాలు నేలపాలైన విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతుల తోటి మంత్రి సురేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారిని నీరజతో రైతులకు జరిగిన నష్టాన్ని నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలని మంత్రి సురేష్ ఆదేశించారు. మంత్రి వెంట రెవెన్యూ తాసిల్దార్ కిరణ్ రెవెన్యూ తాసిల్దార్ కిరణ్ అధికారిణి నీరజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పిచ్చయ్య యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు సింగారెడ్డి పోలిరెడ్డి ఎల్లారెడ్డిగ్రామ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, తిరుమల నారాయణ, ఎంపీటీసీ ఏసోబు, గ్రామ రైతులు ఆయన వెంట ఉన్నారు.

## రామతీర్థం నీరు అందించింది టిడిపి ప్రభుత్వమే: ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రామతీర్థం త్రాగునీటిని ఇంటింటికి అందించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని జివిఆర్ రోడ్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జగన్ రెడ్డి ప్రభుత్వంఇంటింటికి త్రాగునీరు అందించలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రతి కాలనీలో చెత్తను కూడా శుభ్రం చేయడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ గతంలో వేసిన సిసి రోడ్లు, నీటి కుళాయిల తప్ప ప్రస్తుతం వారు కొత్తగా చేపట్టినవి ఏమీ లేవని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాగానే యధావిధిగా ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామన్నారు. చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో ఉంచారని తెలియపరిచారు. ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియపరచి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సంధాని బాషా, పట్టణ అధ్యక్షులు కోనపు రెడ్డి సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, గాంధీ చౌదరి, అంబటి శ్రీనివాసులు, మండల ఐటిటిపి అధ్యక్షులు తుమ్మ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న భైరవకోన జలపాతం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జలపాతం వద్ద జలప్రళయ ఉదృతి పరవళ్ళు తొక్కుతుంది. ఎత్తైన రెండు కొండల మధ్య నీరు అధికంగా కిందకు పడుతుండటంతో జలపాతం వద్ద ఉదృతంగా నీరు ప్రవహిస్తూ భక్తులను పర్యాటకులను కనువిందు చేస్తుంది. ఈ సందర్భంగా భైరవకోన వచ్చి భక్తులు పర్యాటకులు జలపాతం వద్దకు వెళ్లకుండా సమీపం నుండి వీక్షించి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని చైర్మన్ కోరుతున్నారు.






# అంబేద్కర్‌కి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన సేవలు మరువలేనివని నగర పంచాయతీ చైర్మన్ పి.వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్.డి.రామకృష్ణ అన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు ఫారెస్ట్ ఆఫీస్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని పెద్ద మార్కెట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ బొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, పలువురు ముఖ్య నాయకులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, టౌన్ అధ్యక్షులు, జేసిఎస్ నాయకులు కావేటి ఈశ్వర్ నాయుడు, ఇంచార్జి, సచివాలయ కన్వీనర్‌లు, వైసీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి నాయకుల ఆధ్వర్యంలో...**

నగర పంచాయతీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించి, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రామాంజనేయులు గిద్దలూరు నియోజకవర్గ కో కన్వీనర్ గుమ్మ రాముడు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి దూదే కుల బాదుల్లా, అన్న యోజన గరీబ్ కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర కిసాన్ మోర్చ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు కే.తిరుపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎన్.వీరచక్రం, జిల్లా ప్రచార కమిటీ కాసులు, రాచర్ల మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, రాచర్ల సెల్ కన్వీనర్ మహేష్, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

**పామూరులో ....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమ సమాజ నిర్మాణం కోసం చేసిన కృషి స్ఫూర్తిదాయకం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడుసుమల్లి ప్రభాకర్, సయ్యద్ అమీర్ బాబు, మార్నేని రామకృష్ణ, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, గుత్తి మహేష్, షేక్. సంధాని, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, చావా సుబ్బారావు, గోళ్ళ వీరబాబు, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కోటపాటి రాము, దయిండే హనుమంతరావు, షేక్.ఖాజా రసూల్, హజరత్, దొరబాబు, కొప్పలి రాజేంద్ర, పులి నాయబా, మొబినా మౌలాలి, ఖాదర్ బాషా, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**టంగుటూరులో...**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు, అధికారులు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మండల వైకాపాఅధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మద్దిరాలు మమత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కందులూరు, ఎం.నడుమునూరు, జయవరం, అనంతవరం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో అంబేద్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**తర్లుపాడులో..**

మండల కేంద్రమైన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేత్కర్ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీఓ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూరెడ్డి సుబ్బారెడ్డి, మండల పంచాయితీ కార్యదర్శులు కాలంగి శ్రీనివాసులు, గోసు పద్మ, గీతా, మోహన్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అద్దంకిలో...**

పెరిగిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని భాజపా నాయకులు పరుచూరి శ్రీనివాసరావు అన్నారు. అద్దంకి సింగరకొండ రహదారిలోని విద్యుత్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం నిరసన తెలియజేశారు. రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రగుంట శ్రీనివాసరావు, కొండముది బంగారు బాబు, కాలేశా బాబు, సుబ్రహ్మణ్యం, రావిపాటి విష్ణువర్ధన్, కొత్తమాసు నాగరాజు, దేవరపల్లి సురేష్, అశోక్, తదితరులు ఉన్నారు.

**అంబేద్కర్‌కు నివాళులు...**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

**వైకాపా ఆధ్వర్యంలో ...**

ఆదర్శనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శాప్ నెట్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ చైతన్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు జ్యోతి హనుమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్ కొత్త గొర్ల వెంకట సుబ్బారావు, నాయకులు రవికుమార్, బాల వీరయ్య, కొండలు, పూనూరి నరేంద్ర, సుధాకర్ రెడ్డి, కూరపాటి రామకోటేశ్వరరావు, జ్యోతి చంద్రమౌళి, గోపు శ్రీనివాసరావు, మస్తాన్, తదితరులు ఉన్నారు.

**ఐక్యవేదిక ఆధ్వర్యంలో...**

ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రోటరీ మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసరావు, జజ్జనర ఆనందరావు, నాగేశ్వరరావు, అంకం నాగరాజు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, సయ్యద్ హుస్సేన్, భాష, ఖాసిం, చందు, వీరాంజనేయులు, హనుమంతరావు, ఫణి, అజిల్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో....**

అసమానతల అంతమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని యుటిఎఫ్ జిల్లా నాయకులు బాబురావు అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రమౌతు నాగయ్య, సాంసంన్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజశేఖర్, అంకమరావు, హనుమంతరావు, పూర్ణ, రామారావు, రాజు, అర్జున్, హరికృష్ణ, వీరు, శ్రీను, అశోక్, అంజయ్య తదితరులున్నారు.

**లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో...**

పట్టణంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. బ్రాంచ్ ఏవో నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమర్నాథ్ మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి ఎన్నో బాధలను, అవమానాలను భరించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో ఏబీఎం ఎస్ డి ఖాదర్‌మస్తాన్,పివిఎస్ నాగేశ్వరరావు, ఏవో సంజయ్, సత్యనారాయణ, పద్మజ, సాయివాణి, మన్నం త్రిమూర్తులు, దాసరి సుబ్బారావు, కోటా శ్రీనివాసరావు, సాగర్, శ్రీను, వీరాస్వామి, తదితరులు ఉన్నారు.

**కంభంలో..**



అర్ధవీడు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బహుజన పరిరక్షణ సమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు, అర్ధవీడు మండల ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా అర్ధవీడు ఎస్సై నాగమల్లేశ్వర రావు, వైయస్సా ర్సీపి నాయకులు రఘు, అంబేద్కర్ గురుకుల పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బలరాంరెడ్డి, స్థానిక సర్పంచి మునగాల వసంతమ్మలు మాట్లాడుతూ సూద్రా అతిశూద్రులకు హక్కులు కల్పించే విధంగా ఆయన భారత రాజ్యాంగం రాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి మార్కా పురం అధ్యక్షులు రమేష్, ఎండి బషీర్. కో ఆప్షన్ సభ్యులు జిలాని, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# అంగన్వాడి వేతనాలు పెంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని గ్రాట్యూటి అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి బుధవారం వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వినపత్రం ఇవ్వటం జరిగినది. అనంతరం ప్రాజెక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మపాల్గొని మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సున్నా నుండి ఆరు సంవత్సరాలు లోపు పిల్లలకు అంగనవాడి వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించటం లేదని, నిరంతరం నిత్యవసర సరుకులు ధరలు, డీజీలు, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదని, అంగనవాడి వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపటం కష్టంగా ఉందని ,అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ ఇంత వరకు నెరవేర్చలేదని గద్యంత్రము లేక ఈనెల 8 నుంచి రిలే నిరాహారదీక్షకు పూనుకోవటం జరు గుతుందర న్నారు. అంగన్వాడీలు దశలవారీగా అనే ఆందోళనలు చేసినా అధికారులతో చర్చలు జరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని సిఐటియు, ఏఐటీయసి, ఐఎఫ్టియు అనుబంధ అంగనవాడి యూనియన్స్ నిర్ణవించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వెంకట శ్రీలక్ష్మి, ఏ.నారాయణమ్మ టి.ప్రమీల, మాదిరెడ్డి బాలనాగమ్మ, నాగేశ్వరమ్మ, రమాదేవి, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, దీనమ్మ, మరియమ్మ, గూడూరు సలోమి, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పొగాకు పంట పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు పొగాకు బోర్డ్ వేలం కేంద్రం పరిధిలోని శివపురం, టి.నాయుడుపాలెం, మల్లవరపాడు, కారుమంచి, ఎం.నిడమలూరు, పొందూరు, గొర్లమిట్ట, మట్టిపాడు, కే.ఉప్పలపాడు, తుమాడు, చిరుకూరుపాడు, మొదలగు గ్రామాలలో టంగుటూరు పొగాకు బోర్డుఅధికారులు, క్షేత్ర సిబ్బంది, పొగాకు తోటలను పరిశీలించినారు. ఈ నెల 3,4,5 తేదీలలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పొగాకు తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటన భాగంగా పొగాకు బోర్డు నూతన చైర్మన్ చిడిపోతు.యశ్వంత్‌చ విస్తరణ విభాగం మేనేజర్ జి.దామోదర్, పొగాకు బోర్డు సభ్యులు బొడ్డపాటి బ్రహ్మయ్య, టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారితో కలిసి జమ్ములపాలెం, కాకుటూరివారి పాలెం, పాలేటిపాడు, తూమాడు, సాదువారిపాలెం, కే.ఉప్పలపాడు, చిరుకురుపాడు గ్రామాలలో పొగాకు పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి జాగ్రత్తలు తీసుకోమని తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు వలన పొగాకు పంటకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేశారు.

## పేదల ఆర్థికాభివృద్ధి జగనన్న లక్ష్యం :జడ్పిటీసి



కనిగిరి, మేజర్‌న్యూస్: పేద ప్రజలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని వంగపాడు సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగనన్న(ఏపీకి జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును జడ్పిటీసి మడతల కస్తూరి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కస్తూరిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల ద్వారా అన్ని వర్గాల పేదలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జెబివి మల్లిఖార్జునరావు, ఇఓ (పిఆర్ ఆర్‌డి) ఓ.అన్నమ్మ, వంగపాడు, కృష్ణా పురం, జమ్మలమడక సర్పంచ్‌లు, రైతుసేవ సంఘం అధ్యక్షుడు శిద్దారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో చింతలచెరువు



కనిగిరి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురాం కుమార్తె వివాహం విజయవాడలో బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యుత్ దోపిడీపై బీజేపీ ధర్నా

### - పేద ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ సర్కార్ -

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నడ్డి విరుస్తుందని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. బుధవారం బీజేపి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ అధికారిక డేటా ప్రకారం గృహ వినియోగదారుల సగటు ప్రస్తుత రేటు రూ. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 2018-19లో యూనిట్‌కు 5.45 కాగా, 2019-20లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే సగటు కరెంటు రేటు రూ.యూనిట్‌కు 6.02గా మారింది అన్నారు. 2020-21లో ఇది మరింత పెరిగి రూ. యూనిట్‌కు రూ.6.51, 2021-22లో యూనిట్‌కు 6.97 అయింది అని అన్నారు. అంటే కేవలం మూడేళ్లలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం కరెంట్ రేటును రూ. యూనిట్‌కు 1.52 పెంచిందని విమర్శించారు. అనంతరం విద్యుత్ శాఖ ఇంజనీర్‌కు అధికధరలను నియంత్రణ చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్ర శేఖర్, మద్దెల లక్ష్మి, కంబం వెంకటరమణ, పొట్టి సుబ్బారావు, శివప్రసాద్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, పైడిమర్రి శ్రీనివాసులు, బొంతల కృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆమంచి



మార్టూరు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ రైతులకు తీరని బాధ మిగిల్చింది. పర్చూరు నియోజకవర్గ పరిధిలో వేలాది ఎకరాల పంట జలమయమైంది. ఈ తుఫాను కారణంగా మార్టూరు నుండి రాజుగారి పాలెంకు వెళ్లే రోడ్డు మార్గంకు గండిపడటంతో రైతులు ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం విషయం తెలుసుకున్న చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. గండిపడిన స్థలానికి చేరుకుని ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో గండి పూడ్చి మరమ్మత్తులు చేశారు. అనంతరం జలమయమైన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, డిఈ ఏఈ, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## సోమిశెట్టి లక్ష్మీనారాయణకు పరామర్శ



పామూరు, మేజర్‌న్యూస్: ఇటీవల అనారోగ్య బారినపడి మెరుగైన వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆర్యవైశ్య ప్రముఖులు సోమిశెట్టి లక్ష్మీనారాయణను టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని బుధవారం టిడిపి నేతలతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్లస్టర్ ఇంచార్జిలు అడుసుమిల్లి ప్రభాకర్, గుంటుపల్లి శ్రీనివాసులు, పోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్, యిర్రి కోటిరెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, కోటపాటి రాము, పాలపర్తి వెంకటేశ్వర్లు, మోరుబోయిన దొరబాబు, యాదాల మాలకొండయ్య పరామర్శించారు.

## తుఫాన్‌తో రైతులకు తీవ్ర నష్టం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తూఫాన్‌తో మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటల్లిందని, నష్ట పరిహారం అందచేసి రైతులను ఆదుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను ప్రభుత్వంను డిమాండ్ చేశారు. తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న పంటలను టిడిపి నేతలు బుధవారం పరిశీలించారు. మండలంలో రైతులు సాగు చేసిన మిర్చి, కంది, పత్తి, మొక్క జొన్న, పొగాకు, వైట్ బార్లీ, బొబ్బర్లు, మినుము, వరి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని అన్నారు. మండలంలోని రైతులకు సుమారుగా 100కోట్ల నష్టం జరిగివుంటుందని అన్నారు. తక్షణమే నష్ట పోయిన రైతులకు పరిహారం అందచేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గంగినేని శేషగిరి, ఊళ్ళగల్లు మాజీ సర్పంచ్ చౌదరి, గుద్దేటి చిన్న నారాయణ రెడ్డి, కుంటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పహారాలో వాహనాల రాకపోకలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో మిచౌంగ్ తూఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిశాయి. దీనితో మండలంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. చిలకలేరు, గుండ్లకమ్మ, పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ముండ్లమూరు, వేంపాడు మధ్య గల చిలకలేరు బ్రిడ్జ్ పైనుండి ప్రవహిస్తుంది. బ్రిడ్జి పైన సుమారు అడుగు ఎత్తులో నీరు ప్రవహిస్తుంది. ముందస్తు చర్యలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌లను బ్రిడ్జి వద్ద స్థానిక ఎస్‌ఐ కృష్ణయ్య కాపాల ఉంచారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు ఇరువైపులా పోలీస్‌లను ఉంచారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కృష్ణ దీప్తి దంపతులు కుటుంబసభ్యులు బుధవారం భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకట సత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాల ధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన బిక్షదాతలు కృష్ణ దీప్తి దంపతులను కుటుంబ సభ్యులను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, పట్టణానికి చెందిన పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ మాట్లాడుతూ తాము గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అనేక సేవలు అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ పార్టీ అధికారం లేక వస్తే తెలంగాణ కన్నా ఆంధ్రాలో అంగన్వాడీ కార్యకర్తలకు వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టి నాలుగున్నర సంవత్సరాల అవుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఒక రూపాయి వేతనం పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ప్రభుత్వా విమర్శించారు. ఈనెల 8వ తారీకు నుంచి అంగన్వాడి సెంటర్లకు తాళాలు వేసి నిర్వర్తిక సమ్మె చేస్తున్నారని ఈ సమ్మెను ప్రజలు రాజకీయ పార్టీలు అభ్యుదయ భావాలు కలిగిన వారు సమ్మెను జయప్రదం కోసం సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే అన్వర్, అంగన్వాడి యూనియన్ నాయకులు కొండమ్మ, ఆదిలక్ష్మి, మున్నా, సోములు బాయ్, భారతి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా డిప్యూటీ డి.ఎం. హెచ్.ఒ. డాక్టర్ ఎం.శ్రీనివాసరావు సాహితీ వేత్త కవి బొట్టుముక్కల నాసరయ్య దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు బాలనాగసర్ జ్ఞానయ్యలు అంబేద్కర్ 67వ వర్ధంతికి జోహార్లు అంటూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అన్ని వర్గాల యువకులు, మేధావులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

**ఉలవపాడులో...**




మండలంలోని ఉలవపాడు చాకిచర్లలోని శ్రీశ్రీ నగర్‌లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉలవపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల.సింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, మండల జె.సి.ఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, ఫజల్, బ్రహ్మయ్య, రాము అలాగే చాకిచర్లలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష ప్రధానకార్యదర్శులు సుదర్శి మల్లికార్జున, జూటూరి రాము, అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. చాకిచర్ల పాఠశాలలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలిపారు. అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు ఇంటింటికి వెళ్లి పప్పు బెల్లాలు పంచారు.

**త్రిపురాంతకంలో...**



కులమతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరిన మహోన్నతమైన వ్యక్తి అని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా జోహార్లు అర్పిస్తూ పూలమాలలు వేసి ఆయన మాట్లాడారు. మంత్రి సురేష్ వెంట మండల రెవెన్యూ తాసిల్దార్ కిరణ్ ఎంపీడీవో సాంబశివరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి గ్రామ సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు రిప్ కమ్మ మండల పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, మం డల పార్టీ మహిళా అధ్యక్షురాలు సరళ, దేవస్థానం మాజీ అధ్యక్షులు పద్మజ మల్లికార్జునరావు, కంచుపాటి వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బా రావు కోటి తదితరులు ఉన్నారు.

# తుఫాన్ బాధిత ప్రజలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఏ ఒక్క ప్రాణము కోల్పోకూడదని ఉద్దేశంతో మండలంలో ప్రభుత్వ యంత్రాంగం రాత్రి పగలు తేడా లేకుండా చిత్తశుద్ధితో పని చేసిందని కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ప్రజలకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, కరేడు పంచాయతీలోని బాల కోటయ్య సంఘం పునరావాస కేంద్రంలో చాకిచర్ల తుఫాన్ షెల్టర్‌లోను ఈ సహాయం అందించారు. 25 కేజీల బియ్యం, కేజీ నూనె ప్యాకెట్, యర్రగడ్డలు, కేజీ కందిపప్పు, ఉల్లగడ్డలు పంపిణీ చేశారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన వారికి కుటుంబంలో ఒకరికి అయితే 1000, ఇద్దరికీ 2000, అంతకుమించి కుటుంబ సభ్యులు ఉంటే 2500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. 272 కుటుంబాలకు 500500 రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ సమయంలో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన అధికారులకు శాసనసభ్యులు అభినందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు సాంకేతిక నైపుణ్యం సహాయంతో మండలంలో ఒక్క ప్రాణం పోకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ, వీఆర్వోలు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల సింగారెడ్డి, మల్లవరపు సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు పోతురాజు, జెసిఎస్ కన్వీనర్ ధనకోటి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే నూరు శాతం పూర్తి చేయాలి: ఆర్డీఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని పక్కాప్రణాళికతో చేపట్టాలని కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. బుధవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో మునిసిపల్, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి కులగణన ప్రారంభించి 18వ తేది లోపు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. అధికారుల పర్యవేక్షణలో వాలంటీర్లు తమ పరిధిలోని 50 ఇళ్లను సందర్శించి, పూర్తి స్థాయిలో వివరాలను కులగణన యూప్‌లో పొందుపరచాలని తెలిపారు. ప్రజలందరూ సంబంధింత వాలంటీర్లు తెలియచేసిన తేదీల నందు ఇంటివద్ద ఉండి కులగణనకు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలోని అన్ని సంఘాల నాయకులు అధికారులు కులగననకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, కమీషనర్ డి.వి.ఎస్ నారాయణరావు, డి.ఎ.ఓ జయవర్ధన్, ఆర్ఐ రమేష్, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి



పామూరు, మేజర్‌న్యూస్ : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయని పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, ఒకటవ ప్రాదేశిక మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పట్టణంలోని 274 బూత్ పరిధిలో బూత్ ఇంచార్జ్ మండ్ల రమణయ్య ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేసి బాట్ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరం అన్నారు.

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మండలంలోని మోపాడు గ్రామంలో దేవరపు మాల్యాద్రి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి నియోజకవర్గ మహిళా కో ఆర్డినేటర్ మద్దిశెట్టి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థికసాయం

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయితీ పరిధిలోని మల్కిపురంలో ఖాసిం అనే యువకుడు అకాల మరణం చెందిన విషయం బాధితుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేలు రూపాయలను అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన మానవత స్వచ్ఛంద సేవా సమితి పొదిలి సభ్యులు కే.యల్లమందా రెడ్డి, బండి అశోక్, బాజీ కరీముల్లా, రబ్బానీ, యెద్దు నగేష్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.వై కార్డ్స్ పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనము చాకిచర్ల గ్రామానికి చేరింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యాశాఖ అధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన సమగ్ర శిక్ష నిర్వహణ, కేజీబీవీ, మధ్యాహ్న భోజన పథకము, మహిళా సంక్షేమం, మోడల్ స్కూల్స్ నిర్వహణ, స్కిల్ డెవలప్మెంట్, వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాలు బాలిక సంక్షేమ కార్యక్రమాలు తదితర వాటికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తం వెచ్చించి నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం పి.ఎం.వై కార్డ్స్‌ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏ.పీ.ఓ వై.వెంకటేశ్వర్లు, ఏ.పి.ఎం నవీన్, వ్యవసాయ, ఉద్యానమనశాఖా ధికారులు బి.జ్యోతి, సర్పంచ్ వి.విజయమ్మ, చాకిచర్ల డాక్టర్ సింధు ప్రియా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్డిఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పాలపర్తి జాన్ ఇర్విన్ బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణ రావులు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, మాణిక్యరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిఎవో జయవర్ధన్, ఆర్ఐ రమేష్, కౌన్సిలర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాగుమడుగులో 'వై ఎపి నీడ్స్ జగన్'

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వాగుమడుగు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యంపిపి మురళి కృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడు పాల్గొన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రావాలన్నారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమం ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకట రెడ్డి, సర్పంచ్‌లు బూదల జోషప్, పాలూరి లక్ష్మి వెంకటేశ్వర్లు, యంపిటిసి చక్కెర వెలుగొండయ్య, నోడల్ అధికారి రావూరి జనార్ధన్, పంచాయతీ సెక్రటరీ యస్సిసెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంజీవరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.











# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

కనిగిరి, మేజర్‌న్యూస్: దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే టీడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సంధర్భంగా ఒంగోలు బస్టాండ్‌లోని ఆయన విగ్రహానికి ఉగ్ర నరసింహారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, నాయకులు వివిఆర్ మనోహర రావు, షేక్ అహ్మద్, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, కోటా సురేష్, శ్యామల వెంకటేశ్వర్లు, కాసుల శ్రీరాములు, తిరుపాలు, జంషీర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

**అద్దంకిలో...**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘసంస్కర్త మరియు భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, సామాజిక అసమానతలను రూపుమాపటం మరియు న్యాయాన్ని ప్రోత్సహించడం కోసం ఆయన చేసిన అవిశ్రాంత కృషి దేశంపై చెరగని ముద్ర వేసిందన్నారు.

**కనిగిరిలో...**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వైసీపి నాయకులు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సంధర్భంగా ఒంగోలు బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, డాక్టర్ పి.మురళీ కృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దేవరాజ్, వేల్పుల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.రవికుమార్, పి.అరుణోదర్, ఎస్.రంగనాయకులు రెడ్డి, నాగూర్ బి, భారతి, బొట్టు శ్రీనివాసులు, జీవరత్నం, మండల యూత్ అధ్యక్షులు మాలి, కె.పెద్దన్న, బీసీ నాయకులు కంటు గురవయ్య, జైపాల్, దాసరి మురళి, జానీ, డాక్టర్ రసూల్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

**పొదిలిలో...**



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి సంద ర్భంగా పొదిలిలోని ఎబి యం స్కూల్ అవరణలో, ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో వున్న అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. పొదిలి మండల విద్యాశాఖాధికారి శ్రీనివా సరెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కే.యల్లమందా రెడ్డి, బండి అశోక్, యెద్దు నగేష్, కొండయ్య, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలి....**

ప్రభుత్వం ఈ శీతాకాలం పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ పొదిలి మండల అధ్యక్షులు వి.సురేష్ మాదిగ అన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు ఐజాక్ మాదిగ, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ నాయకులు టి.రామా రావు, ఎం.కిషోర్ కుమార్, ఎం.కిరణ్ కుమార్, యస్.మాణిక్యరావు, సుధీర్, ఏలీషా, ఆనంద్, ఆంతోని, జాన్ పాల్, సుందరరావు, ప్రభు పాల్గొన్నారు.

# కుల గణన బాధ్యతగా నిర్వహించాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీడీవో**



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పారదర్శకంగా నిర్వహించి మండలానికి మంచి పేరు తీసుకురా వాలని బుధవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీడీఓ డీ.నరసయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎంపీపీ అమూల్య, తాసిల్దార్ రమాదేవిలు అతిథులుగా పాల్గొన్నారు. అనం తరం వారు మాట్లాడుతూ కుల గణన అనేది ఎప్పుడో స్వాతంత్రానికి మునుపు 1931లో చేపట్ట డం జరిగిందని దాని తర్వాత దేశంలో మొదటగా బీహార్ ప్రభుత్వం చేపట్టగా, రెండవ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వేను నిర్వహించటానికి తలపెట్టిందని, కావున ఈ సర్వేను సిబ్బంది అందరూ కూడా సమన్వయంతో పనిచేసి పై అధికారుల సూచనలను సలహాలను పాటిస్తూ సమగ్రంగా కుల గణన చేసి సంబంధిత యాప్ నందు నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.ఈసర్వే వల్ల వివరాలు తెలియ జేసే కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు జరగవని దీనివల్ల ప్రభుత్వం నుంచి మేలు అయితే జరుగుతుంది కానీ ఎటువంటి ఇబ్బందులు ఉండవని దీనిని ప్రజలకు అవగా హన కల్పించి సర్వేలో అందరూ అధికారులు పాల్గొని వారి స్థితిగతులను పూర్తిగా అడిగి తెలుసుకుని నమోదు చేయాలన్నారు. ఈ సర్వేలో కేవలం కులానికి సంబంధించింది మాత్రమే కాదని సామాజిక ఆర్థిక అన్ని రకాల స్థితిగతులను ఈ సర్వే ద్వారా సేకరించి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని, కావున సేకరించే సభ్యుల నుండి వివరాలు సేకరించక ముందు వారికి సంబంధిత సర్వే గురించి అవగాహనపరిచి వివరాలు సేకరించి నమోదు చేయాలని, అలాగే సేకరించిన సర్వే వివరాలు ప్రభుత్వం చాలా గోప్యంగా ఉంచడం జరుగుతుందని దీనిని సిబ్బంది ప్రజలు అందరూ గమనించాలని సర్వే కు అందరూ సహకరించాలని మరి ముఖ్యంగా సిబ్బంది బాధ్యతగా పారదర్శకంగా సమగ్రంగా సర్వే నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 9నుండి ప్రారంభమవుతుంది కాబట్టి సంబంధిత సిబ్బంది తాము సర్వే నిర్వహించే ప్రాంతంలోని కుటుంబాల వ్యక్తులకు ముందస్తు సమాచారం అందజేసి సిబ్బంది వెళ్ళినప్పుడు ఆ కుటుంబంలోని సభ్యులు ఉండే విధంగా ప్రణాళికను తయారు చేసుకొని సర్వే నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, కుల సంఘాల నాయకులు, ఈఓఆర్డి ఆదాంషఫీ, ఏవో రాజశ్రీ, ఏఈ శ్రీనివాసులు, ఏపీ ఓ.మహాలక్ష్మి, ఏపీ ఎం ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ



కందుకూరు, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధితులకు అండగా ఉండేందుకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాధితు లకు నగదు, నిత్యవాసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని బాధితులకు నిత్యావసర సరుకులు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ 171 కుటుంబాలకు చెందిన 391 మందికి రూ.302500ల సహాయంను అందిచినట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు కోసం బాబు రావాలి: గాయం తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కూడలి అరుణ దశరథ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి మన రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబు పాలన రావాలని భవిష్యత్తుకు గ్యారంటీ కావాలంటే చంద్రబాబు రావాలని రాష్ట్రంలోని ప్రజలందరూ కోరుకుంటున్నారని ప్రస్తుతం ఉన్న పాలన దోచుకోవటం దాచుకోవటం అన్న చందంగా మారిందని ఆంధ్రప్రదేశ్ అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మారిందని అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ముఖ్యమంత్రి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మన మండలంలోని సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుందురు బ్రహ్మారెడ్డి, రాజాబాబు, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ ఎస్ఎస్సి అధ్యక్షులు ఉసైల బెంజి, యాండ్లూరి అశోక్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శలు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని 15వ వార్డులో నివాసం ఉంటున్న అద్దేపల్లి శ్రీనివాసరావు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి శ్రీనివాసరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శ్రీనగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు కరి రాములు భార్య అంజమ్మ మంగళవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వంట స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలకు సంభందించిన కిట్లును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పి టీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డిలు బుధవారం పంచాయితీ కార్య దర్సులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవ త్సరాలకు పైబడిన వారిని క్రీడల్లో భాగస్వామ్యులను చేయడం ద్వారా మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం పెంపొందుతుందన్నారు. క్రికెట్, వాలీ బాల్, టెన్నిస్, ఖోఖో తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జెబివి మల్లిఖార్జునరావు, గోవిందరెడ్డి, బ్రహ్మారెడ్డి, బుల్లబ్బాయి, పంచాయితీ కార్యదర్సులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఇంటూరి రాజేష్



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ని ఎస్‌విఎస్ ఫంక్షన్ హల్‌లో రిటైర్డ్ మేనేజర్ పిన్నం రాజు ప్రభాకర రావు, వసంత ల కుమార్తె కుమార్తె శర్వాణి దివ్య జోత్స్న, కౌశిక్‌ల వివాహ వేడుకల్లో తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్య క్షులు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు. నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ గ్రామీణ డాన్ సేవక్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

## పార్లమెంట్‌లో గళమెత్తిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తపాలా శాఖ గ్రామీణ డాన్ సేవక్ డిమాండ్లను పరిష్కరించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుచూ తపాలా శాఖలో ఎన్నో సంవత్సరాల నుండి గ్రామీణ డాన్ సేవక్ ఉద్యోగులు పనిచేయుచున్నారని, వారు దేశంలోని 60 శాతం గ్రామీణ ప్రజల సేవింగ్ బ్యాంకు, సేవింగ్ సర్టిఫికేట్లకు, తదితర అవసరాలకు సంబందించిన అన్ని విషయాలు చూస్తున్నారని, సుప్రీమ్ కోర్టు కూడా వారు సివిల్ పోస్టుల అర్హత కలిగి ఉండుటచే సాధారణ పౌర పోస్టులకు వారు అర్హులని ప్రకటించిందన్నారు. వారి కోరిన విధంగా పలు డిమాండ్లను ఆమోదించవల్సిందిగా కేంద్ర మంత్రిని కోరారు.

**డిమాండ్లు ఇవే**

1. గ్రామీణ డాన్ సేవక్ ఉద్యోగుల స్టేటస్ నిర్ధారించి 8 గంటల పని విధానాన్ని ఆమోదించడం.
2. ఉమేష్ చంద్ర కమిటీ మంజూరు చేసిన మూడు సమయ స్థాయి పెంపుదలను మంజూచేయడం
3. ఉమేష్ చంద్ర కమిటీ ఆమోదించిన విధంగా వారికి రూ 5 లక్షల గ్రాట్యుటీని ఆమోదించడం.





# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

## తుపాను పంట నష్ట అంచనా పక్కాగా ఉండాలి - తక్షణమే నష్ట పరిహారం అందజేయాలి

## దెబ్బతిన్న ఎకరాకు రూ.30 వేలు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు

## బొద్దులూరివారిపాలెం, వలేటివారిపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు మండలం బొద్దులూరివారి పాలెం, వలేటివారిపాలెం గ్రామాలలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజులుగా ఈ రాష్ట్రాన్ని ఆతలాకుతలం చేస్తున్న మిచౌంగ్ తుఫాను బీభత్సానికి ముఖ్యంగా సముద్ర తీర ప్రాంత రైతాంగం, రైతులు, కౌలు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం అన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కారణం అన్నారు. ఈ ముఖ్యమంత్రి గొప్పగా చెప్పుకుంటున్నాడు ధాన్య స్థిరకరణ నిధి పెట్టి పంటను కొనుగోలు చేస్తానని మాటలు కాదు చేతల్లో చూపించాలన్నారు. మేం అధికారంలో ఉన్నప్పుడే హెక్టార్‌కి రూ 20 వేలు చెల్లించామని గుర్తు చేశారు. ఈ ప్రకృతి వైపరీత్యానికి పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు హెక్టార్‌కు రూ 30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే రైతులకు అండగా నిలిచి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దామచర్ల వెంట పోలవరపు వెంకటరామయ్య, మండల పార్టీ అధ్యక్షులు నల్లమోతు బాలగంగాధర్, చప్పిడి శేషయ్య, ముప్పవరపు శ్రీనివాసరావు, గళ్ళ సురేష్, పాతూరు పూర్ణ, నల్లమోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డుల సేవలు భేష్

## 61వ వ్యవస్థాపన దినోత్సవంలో జిల్లా ఎస్పీ మలికగర్గ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ హెూంగార్డ్ వ్యవస్థకు, పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ సూచించారు. హెూంగార్డ్స్ 61వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1963లో హెూంగార్డ్ వ్యవస్థ ఆవిర్భవించిదని, హెూంగార్డుల సేవలు, ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా డిసెంబరు 6న హెూంగార్డ్స్ రైజింగ్ డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 694 హెూంగార్డులు (వీరిలో 82 మంది మహిళాలు) విధులు నిర్వహిస్తున్నారని, హెూంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్భాగమని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మిచౌంగ్ తుపాను సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం, ట్రాఫిక్ అంతరాయం జరగకుండా ఇతర శాఖల అధికారులతో హెూంగార్డులు, పోలీసులు కీలక పాత్ర పోషించారని, వారికి రివార్డ్స్ కూడా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డిఎస్‌బి డిఎస్పీ బి.మరియదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిపిఓ ఏవో యం. సులోచన, తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి, ఆర్ఐ హరిబాబు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ ఏ కన్వెన్షన్‌లో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురాం కుమార్తె వివాహంలో మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రైతులంటే ప్రభుత్వంలో కదలిక లేదు

**తుపాను ముందస్తు చర్యల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం**

**కాలువల్లో పూడిక తీయలేని దుస్థితిలో ప్రభుత్వం**

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు కష్టాలు**

**అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**మంచినీరు కూడా సరఫరా చేయలేక చేతులెత్తేశారు**

**ముంపు ప్రాంతాల్లో రెండోరోజు ఇబ్బందుల్లో ప్రజలు**

**నియోజకవర్గంలో పంట పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**





పర్చూరు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపానుతో లక్షలాది ఎకరాల్లో పంట నీట మునిగి రైతులు కన్నీరు మున్నీరవుతున్న ప్రభుత్వంలో కదలికలేదని, ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమయ్యారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. బుధవారం రెండో రోజు పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం కల్పించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తుఫాను ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రభుత్వం కాలువల్లో పూడిక తీయకపోవడం, ఆధునికరణకు నోచుకోకపోవడంతో తుఫాన్‌తో రైతుల పంట పొలాలు సైతం వరదనీరుతో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు చూపు లేని కారణంగానే రైతులు లక్షలాది ఎకరాల్లో పంటను కోల్పోయారని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత కష్టాల్లో ఉన్న బయటకు రాని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. తుఫాను ప్రభావంతో వచ్చిన వరదతో పాటు కాలువల్లో మీరు పారక పంట పొలాలపై వరదచేరి పంటలన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. కారంచేడు మొండి వాగు పర్చూరు వాగు కట్టలు తెగి వేల ఎకరాల పంటలు నీట మునిగాయని ప్రభుత్వ నిర్లక్ష్యం అక్రమార్కుల అక్రమ సంపాదన కారణమన్నారు. అన్నదాతను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఆది నుంచి నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం కావడం బాధాకరమన్నారు. మంత్రులు అధికార పార్టీ పెద్దలు రైతులకు అండగా నిలవాల్సింది పోయి నమ్మక నీరు ఎత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. చీకట్లో మగ్గుతున్న ప్రజలకు విద్యుత్తును పునరుద్ధించడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం అన్ని గ్రామాలలో శానిటైజేషన్ ప్రక్రియను ప్రారంభించి వ్యాధులను అరికట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించి వారికి అండగా నిలవాలన్నారు.

అన్నదాతకు ఎమ్మెల్యే ఏలూరి భరోసా

నియోజకవర్గంలో అన్నదాతలకు ఎమ్మెల్యే ఏలూరి పంటలను పరిశీలించి భరోసా కల్పించారు. ప్రకృతి విపత్తుల పట్ల ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం రైతాంగని న్యాయం చేసే వరకు పోరాటం సాగిస్తామన్నారు. వరద నీటితో మునిగిన మిర్చి పొగాకు మొక్కజొన్న కంది పత్తి పంటలను పరిశీలించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లి పంటలను పరిశీలించారు. రెండో రోజు వరద కొనసాగుతున్న ప్రాంతాలను ట్రాక్టర్ పై వెళ్లి పంటలను పరిశీలించారు. మురుగునీటితో రెండో రోజు ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాలలో పర్యటించి వారికి ధైర్యం కల్పించారు. గర్నెపూడి, అన్నంబొట్లవారిపాలెం, ఏదుబాడు, తన్నీరు వారి పాలెం, ఇనగల్లు ,అడుసు మల్లీ ,చిన్న నందిపాడు ,తిక్కరాజుపాలెం, గొల్లపాలెం ,భూషాయపాలెం ,చెరుకూరు రమణయాపాలెం, పోతుకట్ల, వీరన్నపాలెం, నాగులపాలెం, ఉప్పుటూరు నీట మునిగిన పంటలను పరిశీలించారు.



హైదరాబాద్ గోల్కొండ రిసార్ట్స్‌లో జరిగిన విశ్రాంత ఐఎఎస్ అధికారి సతీష్ చంద్ర కుమారుడు తుషార్‌షాను వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులకు తితిదే ట్రస్ట్ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాక్షికంగా దెబ్బతిన్న పూరిల్లు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధూళిపూడిలో పాక్షికంగా దెబ్బతిన్న పూరిల్లు, నీట మునిగిన వరి పంటలను మండల తహశీల్దారు ఎం. ప్రమీల పరిశీలించారు. గృహం కోల్పోయిన వారికి గృహం నిర్మించుకునేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. నీట మునిగిన వరిపైరు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కురగంటి హేమామృతం-ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు లుక్కా బాపనయ్య, వైకాపా నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వరద బాధితులని ప్రభుత్వం పునరవాసం కల్పించే ఆహారం నీళ్లు అందే విధంగా సత్వరం చర్యలు చేపట్టాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణా రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలో దాదాపు 100 కోట్లకు పైగా పంట నష్టం వాటిల్లిందని, ముఖ్యంగా వరి, పొగాకు, కంది, మిరప, శనగ, అరటి పంటలకు తీవ్రస్థాయిలో నష్టం జరిగినందున ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, నియోజకవర్గ శాసనసభ్యులు అధికారులతో కలిసి ఆదుకోవాలి, పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కాంగ్రెసు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజు మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ, ఎంఎస్పి నాయకులు కుమ్మరి కుంట డేవిడ్ మాదిగ వీరి ఆధ్వర్యంలో భారత స్వతంత్ర సమరయోధుడు దళిత బలహీన వర్గాల వికాశానికి పాటుపడిన మహానేత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 67వ వర్ధంతి సందర్భంగా పూలదండలతో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన వాది సర్ను రమణయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోన ప్రతాప్ మాదిగ, యద్దనపూడి సాల్మన్ రాజు మాదిగ, గోన వెంకటయ్య మాదిగ, జుటికే డానియల్ మాదిగ, జుటిక రామయ్య మాదిగ, తగరం అంకయ్య మాదిగ, తగరం బర్నబాస్ మాదిగ, కుమ్మరి కుంట ఇశ్రాయేలు మాదిగ, తాతపూడి జల్సా మాదిగ, తగరం ప్రభుదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ ఖైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరిం చుకొని బుధవారం వేమూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖైతేపల్లి వీరయ్య,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్ నల్లురి రవి,ముల్పూరి సీతయ్య ,ఏలిచర్ల సురేష్,పచ్చిగల్ల అనిల్,కూచిపూడి సురేష్, ఇమానియెలు, షేక్ జాహీర్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమడ వాగుకు రెండు చోట్ల గండి





బాపట్ల,మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో నల్లమడ ఎగువ ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాల వరదనీటి ఉధృతికి నల్లమడ వాగు కు రెండు చోట్ల బుధవారం గండ్లు పడ్డాయి. జిల్లెళ్ళ మూడి బ్రిడ్జి వద్ద పిటి ఛానల్ కు మధ్య కట్ట నల్లమడ వాగు కట్ట మట్టినిగతంలో తొలగించడంతో మరింత బలహీన పడటంతో అక్కడ గండి పడే అవకాశాలు ఉన్న దృష్ట్యా బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాల రెడ్డి బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి పర్యవేక్షణలో సంచుల్లో ఇసుక నింపి వరద నీటి ప్రవాహానికి కొంతమేర అడ్డుకట్ట వేశారు.

**మరో రెండు చోట్ల గండ్లు**

చెరువు జమ్ము లపాలెం శివారు చెరువు ఉప్పరపాలెం సమీపంలో నల్లమడ డ్రెయిన్ మలుపు వద్ద గండిపడటంతో వరదనీరు పీటి ఛానల్ (సాగునీటి కాలువ) ల్లోకి వరద నీరు తోసుకొని ప్రవహిస్తోంది. గండిపడిన ప్రాంతంలో అడ్డుకట్ట వేసేందుకు జెసిబిని రంగంలోకి దించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు గండికి అడ్డుకట్ట వేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే గండికి మరో వంద మీటర్ల దూరంలో వాగుకు మరో గండి పడింది. రెండో గండిని పూడ్చేందుకు జెసిబి సైతం అక్కడికి చేరుకునే పరిస్థితి కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు. అయితే పోలీస్ అధికారులు తప్ప సాయంత్రం వరకు గండ్లు పడిన ప్రాంతాలను అధికారులు సందర్శించలేదని రైతులు చెబుతున్నారు . ప్రధానంగా డ్రైనేజీ శాఖకు చెందిన అధికారులు ఏఈ తప్ప మరెవరు కనిపించడం లేదని చెబుతున్నారు. బాపట్ల డ్రైనేజీ శాఖ ఏఈ భరద్వాజను నల్లమడ వాగు కు పడిన గంటలు పూర్చేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని విలేకరులు వివరణ కోరారు. డిఈ స్థాయి అధికారి తప్ప తమకు ఏం చేస్తున్నామని చెప్పే అధికారం లేదని ఆయన తెలిపారు. వరద ఉధృతి పెరిగితే నల్లమడ వాగుకు మరికొన్ని చోట్ల గళ్ళు పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లమడవాగు డిజైన్ చేసిన దానికంటే వరద స్థాయి పెరిగిందని అధికారులు చెబుతున్నారు. అయితే డ్రైనేజీ శాఖ అధికారుల పాపం రైతులకు శాపంగా పరిణమించింద ని రైతుల ఆరోపిస్తున్నారు. నల్లమడ డ్రెయిన్ కట్టలు మట్టి ని తరలిస్తున్నా ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడమే నేడు ఈ దుస్థితికి కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. వరద ఉధృతి పెరిగి నల్లమడ వాగు కట్టలు తెంచుకుంటే పంటతోపాటు మూల పాలెం గ్రామానికి ముప్పు పట్టిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నల్లమడ వాగు కట్టలు తెంచుకున్న ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికపై మరమ్మత్తులు చేపట్టి వేలాది ఎకరాల్లో వరి పంటను ముంపు బారి నుండి కాపాడాలన్నారు.

## విపత్తుల సమయంలో చేయూతనందించేది రెడ్ క్రాస్ మాత్రమే



బాపట్ల,మేజర్‌న్యూస్: విపత్తుల సమయంలో ముందుగా స్పందించి చేయూతనందించేది రెడ్ క్రాస్ మాత్రమే.. తుఫాను లో, వరదల్లో, అగ్నిప్రమాదాల్లో ముందుండి వెంటనే.బాధితులకు స్వాంతన కలిగించి మీకు మేమున్నామనే భరోసా ఇచ్చేది రెడ్ క్రాస్ మాత్రమే " అని రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ ధర రెడ్డి అన్నారు.మిచౌంగ్ తుఫాన్ బాధితులకు సహాయ పునరావాస కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల అడవి పల్లె పాలెం సముద్రతీర ప్రాంతంలో తుఫాన్ ముప్పు వల్ల నష్టపోయిన మత్స్యకారకుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు, కిచెన్ కిట్లు, హైజీన్ కిట్టు , బిస్కెట్లు అందించి , శిధిల మైన గుడిసెల పై స్వయంగా టార్పాలిన్ పట్టాలు కప్పి గ్రామస్థుల మన్ననలు అందుకున్నారు.రెడ్ క్రాస్ బాపట్ల జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు, ప్రకాశం జిల్లా ఛైర్మన్ ప్రకాశ బాబు', కోశాధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు యుండి సాదిక్, టి. ప్రసాదరెడ్డి, రమణ బాబు, యువ దళ్ కార్యకర్తలు బాలకృష్ణ, సంగాని ఏడుకొండలు గ్రామ రెవిన్యూ అధికారి కరిముల్లా, గ్రామ పెద్దలు సూరి బాబు, అప్పారావు, సచివాలయం సిబ్బంది వైద్య ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలంలో రైతులతో కలిసి వరి పొలాలను,జగనన్న కాలనీలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి రాష్ట్ర నాయకులు కే ధనలక్ష్మి రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య పర్యటనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి తుఫాను నేపథ్యంలో కురుస్తున్నటువంటి భారీ వర్షాల వల్ల రైతులు,కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయా రని,మెట్ట ప్రాంతంలో మినుము సాగు చేసిన రైతులు నష్టపోయారని ప్రభుత్వం వెంటనే నష్టపోయినటువంటి రైతులను కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం ఎకరాకు రూ 25 వేల చొప్పున ఇవ్వాలని,రైతు భరోసా కేంద్రాల ద్వారా రెండో పంటకి మొక్కజొన్న,మినుములు,పెసర పూర్తి సబ్సిడీపై ఇవ్వాలని, జగనన్న కాలనీలో వర్షపు నీరు బయటకు వెళ్లే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య,నాయకులు టి కృష్ణమోహన్,సిపిఎం మండల కార్యదర్శి జి సుధాకర్, వేమూరు కొల్లూరు మండలాల సిపిఎం నాయకులు బి అగస్టిన్ బి సుబ్బారావు,భట్టిప్రోలు మండల నాయకులు ఏం సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ,జి నాగరాజు,ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్,ఎం డేవిడ్,కే రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కష్టం కొంచెమే నష్టం

బాపట్ల,మేజర్‌న్యూస్: మిగ్ జాం తుఫాను నేపథ్యంలో పంట నష్టం అంచనాలు వేసి రైతులను ఆదుకుంటామని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు.. బాపట్ల నియోజకవర్గంలో ని పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆయన కలెక్టర్ రంజిత్ బాషాతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు..బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ముందుచూపుతో తుఫాను బాధితులను ఆదుకునేందుకు, జిల్లాలో ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఈ విషయంలో కలెక్టర్ కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మాట్లాడారు. పంట పొలాలు కోల్పోయిన రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన, కలెక్టర్ బాషా భరోసా ఇచ్చారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి -ఆనందబాబు

వేమూరు,(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని ఆయన చూపిన మార్గం లో నడుచుకుంటూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చాలని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కాఆనందబాబుఅన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు,జనసేన పార్టీ నాయకులు ఊసా రాజేష్,కొండ్రు బుల్లియ్య,పిల్లి శేఖర్,బండారు సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండల పరిధిలో గ్రామాలలో విచన్ తుఫాను వల్ల పడిపోయిన వరి పంటను సిపిఎం బాపట్ల జిల్లా నాయకులు శరత్ కౌలురైతులతో కలిసివెళ్లి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వల్ల చేతికివచ్చిన వరిపంట నీటమునిగి రైతులు, కౌలు రైతులు నష్టపోయారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్యూమూరేషన్ చేసి పూర్తిగా నష్టపరిహా రం చెలించాలని డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా కౌలురైతులు అప్పులుతెచ్చి ఎకరాకు 35వేలు వరకు పెట్టుబడిపెట్టారు,20వేలు కౌలుచెల్లించి పూర్తిగా నష్టపోయారు.రాష్ట్ర ప్రభుత్వం వీరిని అదుకోకపోతే తీసుకొచ్చిన అప్పులు తీర్చలేక కుటుంబాలు చితికిపోతాయి. కొద్దిమంది కౌలురైతులకు కౌలుకార్డులు లేవు ఈక్రాప్ చేయలేదు కావున ఈక్రాప్ తో సంబంధంలేకుండా పూర్తిగా నష్టపరిహారం ఇవ్వలని కోరారు.పంటలను పరిశీలించిన వారిలో రైతుభరోసా కేంద్రం అధికారులు కౌలురైతులు పాల్గొన్నారు.

## పంటపైరులను పరిశీలించిన జనసేన నాయకులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం పరిధిలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులను బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర బాబు,రాంబాబు, రాజేష్, రాధాకృష్ణమూర్తి, మణికంఠ, ఆంజనేష్, సుజిత్, నాగమల్లేశ్వరరావు, జనసైనికులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

కందుకూరు, మేజర్‌న్యూస్: సమసమాజ స్థాపన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్య మని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్ర మాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి నివాళులర్పిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనమైన నివాళు లర్పించడం అంటే, ఆయన అడుగుజాడల్లో యావద్దేశం నడవడమేనని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దళిత నాయకుడు**

**పల్నాటి చెన్నయ్య ఆధ్వర్యంలో...**

భారత రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వవర్ధంతి సందర్భంగా కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటలో దళిత నాయకుడు పల్నాటి చెన్నయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో దూబగుంట గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

**టిడిపి కార్యాలయంలో...**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతో పాటు పడ్డారని ఆయన రచించిన రాజ్యాంగం కోట్లాదిమంది బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని నాగేశ్వరావు సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకట కృష్ణ, మనికే మాల్యాద్రి, లింగాబత్తిని మాల్యాద్రి, దాసరి ప్రమోద్, మచ్చ మనోహర్, గుమ్మ శివ, షేక్ ఫిరోజ్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో ...**

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారి వర్గాలకి మంచి భవిష్యత్తును ఇచ్చే విధంగా ముందు చూపుతో భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. నేడు ఉన్నత చదువులు చదువుతూ మంచి స్థాయిలో ఉన్న వారిలో బడుగు బలహీన వర్గాలు సైతం ముందంజలో ఉన్నారని అది అంబేద్కర్ ఆలోచనే అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలోసిపిఐ నాయకులు, అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాన్ కారణంగా దర్శి నియోజకవర్గంలో గత రెండు రోజులనుండి ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న నియోజకవర్గంలోని అనేక గ్రామాలలోని పంట పొలాలను దర్శి జనసేన నాయకులు పరిశీలించారు. గ్రామాలలోని రైతు లను పరామర్శించారు. దర్శి మండలంలోని చందలూరు, లింగన్నపాలెం గ్రామాలను దర్శి పట్టణ కమిటీ అధ్యక్షుడు చాతిరాశి కొండయ్య, ముండ్ల మూరు మండల కమిటీ అధ్యక్షులు తోట రామారావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి, నియోజకవర్గ సీనియర్ నాయ కులు పుప్పాల పాపారావు సందర్శించారు. రైతులు బొటుకు శేషయ్య, శెట్టినేని లింగారావ్, లింగాల చెన్నయ్య, శింగంశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, శెట్టినేని ఈశ్వరరావు, నంద్యాల రంగారావు, కొట్టే మల్లిఖార్జున, నంద్యాల పెద్ద అంజయ్య, సుంకరగురుస్వామి, సుంకర ఎల్లారావు తదితర రైతు లను అడిగి నష్టాన్ని అంచనా వేయడానికి ప్రయత్నించారు. తదనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, వేలాది ఎకరాలలో మిర్చి, పొగాకు లాంటి అన్ని రకాల పంటలు దెబ్బతి నడం జరిగిందని, కోతకు వచ్చిన పంట చేతికంద కుండా పోయిందని రైతులు కన్నీళ్లతో వాపోవడం ఎంతో బాధ కలిగించి ందని, భారీ స్థాయిలో నష్టం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులందరినీ రాజకీయాలకతీతంగా ఆదుకోవా లని, వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

## దెబ్బతిన్న పంటలు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాను ప్రభావంతో చేగురుపాడులో దెబ్బతిన్న పంటలను బుధవారం సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ తెలుగుదేశం నాయకులతో కలిసి పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు తొలత గ్రామంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, సర్పంచ్ కొమ్మినేని రమేష్‌బాబు, కరణం మోహన్, రాయపూడి శ్రీనివాసరావు, నెప్పల శివ, బోయిడి బ్రహ్మాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తుఫాన్‌కు నష్టపోయిన ప్రజలను, రైతాంగాన్నిఆదుకోవాలి:సీపీఎం

కందుకూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా కందుకూరు నియోజక వర్గంలో పొగాకు మిర్చి,మినుము,సపోటా పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాలలోని పలు గ్రామాలను సందర్శించింది. దెబ్బతిన్న పంటలను పరిశీలించింది. ఉలవపాడు మండలంలో కోటిరెడ్డిగుంట, తిరుపతి కుంట గిరిజన కాలనీలను పరిశీలించారు. వలేటి వారిపాలెం మండలంలోని నలదలపూరు పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం, వలేటివారి పాలెం, కందుకూరు మండలాలలో పొగాకు మిర్చి మినుము పంటలు దెబ్బతిన్నాయి. ఉలవపాడు మండలంలో సపోటా తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. గుడ్లూరు మండలంలో మిర్చి,మినుము పంటలు దెబ్బతిన్నాయి. పొగాకు పంటకు ఎకరాకు సుమారు 50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడి పెట్టారు. మిర్చి పంటకు 70 వేలు ఖర్చు అయింది. మినుము పంటకు 20 వేలు ఖర్చు అయింది. కందుకూరు నియోజకవర్గం లో పంటల ఎన్యూమ రేషన్ బృందాలు పంట నష్టాన్ని సక్రమంగా అంచనా వేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సిపిఎం ప్రతినిధి బృందం కోరింది. వేసిన పంటలో 50 శాతం పొగాకు నష్టపోయింది. మిర్చి తీవ్రంగా దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని దెబ్బతిన్న



పొగాకు,మిర్చి పంటలకు ఎకరాకు 50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మినుము పంటకు ఎకరాకు 20 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ముంపు ప్రాంతాలలో పర్యటించిన సిపిఎం బృందంలో సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జి.వెంకటేశ్వర్లు, జీవీబీకుమార్, ఉలవపాడు, వలేటివారిపాలెం మండల నాయకులు ఎస్. డి. గౌస్ భాషా, దువ్వూరి. జాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.యం. రాయుడు,రైతు ప్రతినిధులు కల్లూరి. శ్రీనువాసులు,నేలపాటి. శ్రీహరి, కోలా పెద్దమాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వాల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడసల

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సెంట్రల్ గవర్నమెంట్ ఆంధ్ర ప్రదేశ్ పేద ప్రజలకు 18 రకాల స్కీములు అందించినట్టు కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడసల బాలకోటయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రామచంద్రపురం అక్కచెరువుపాలెం గ్రామాల్లో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఇన్చార్జ్ ఎంపీడీవో పి.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ ఆధ్వర్యం లో అక్కడికి వచ్చిన ప్రజలచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడిసిన్ బాలకోటయ్య మాట్లాడుతూ సెంటర్ గవర్నమెంట్ స్కీం ద్వారా మండల ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందని మరోసారి గుర్తు చేశారు. అయితే ఈ పథకాలు ఎవరికైనా అందని వాళ్ళకి నేరుగా మండల బిజెపి కన్వీనర్ సంప్రదించా లన్నారు. ఈస్కీం ద్వారా ప్రజలకు ఉపయోగపడ్డాయి అన్నారు. దీంతో పాటు ఉజ్వల గ్యాస్ సిలిండర్ ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి గణేష్ ఇంత చక్కటి కార్యక్రమం చేపట్టి ప్రజలను గ్రామసభల్లో వచ్చే విధంగా చేపట్టిన పంచాయతీ కార్యదర్శి కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడసల బాలకోటయ్య ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం.అంజలీదేవి సచివాలయ సిబ్బంది కలగుంట సుబ్బారావు పాల్గొన్నారు.

## సుడిగాలి బీభత్సం - కుప్పకూలిన ఇల్లు

### - కుప్పకూలిన ఇళ్లను పరిశీలించిన విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో నివసిస్తున్న దాసరి శేషమ్మ ఇల్లు కుప్పకూలి పడిపోయింది. రెండు రోజుల నుంచి మించింగ్ తుఫాన్ ప్రభావం ఒకవైపు జోరుగా వర్షం మరోవైపు ఈదులు గాలితోడు అవడంతో సుడిగాలి బీభత్సం తో శేషమ్మ ఇల్లు పైకప్పులతోపాటు గోడ కూలింది. దీంతో ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులకు షేక్ షఫీ తెలియపరిచారు. దీంతో పంచాయతీ కార్యదర్శి విఆర్ఓ విఆర్ఓ ఇరువురు అక్కడికి వెళ్లి దాసరి శేషమ్మ ఇల్లు కుప్పకూలి ఉన్న పరిశీలించారు. దీంతో నాకు ఆర్థిక సహా యం అందిం చాలంటూ తనకు ఎవరూ లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని వారు తెలిపారు.



# ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది: మంత్రి నాగార్జున

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కడచిన నాలుగు రోజులుగా మిచౌంగ్ తుఫాను ప్రభావం కారణంగా నష్టపోయిన బాధితులకు అండగా ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. వేమూరు నియోజకవర్గం, భట్టిప్రోలు మండలంలోని ఐలవరం ఎస్టీ కాలనీలో తుఫాను బాధితులు 42 కుటుంబాలకు ప్రభుత్వ సహాయంగా రూ 2వేల500లు నగదు,నిత్యవసర వస్తువులు బియ్యం కందిపప్పు నూనె పంపిణీ చేశారు. ఐలవరం ఎస్టీ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని చర్యలను చేపడుతున్నారన్నారు. దాన్యం తడిసిందని రైతులు దిగులు పడవలసిన అవసరం లేదని ప్రతి రైతు నుండి ఆఖరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.గత రెండు రోజులుగా అకాల వర్షాలతో ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటే మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



అనుచిత వ్యాఖ్యలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పట్టిసీమ నుండి నీటిని విడుదల చేసి ఉంటే ఈనాటి ఈ పరిస్థితి దాపురించేది కాదంటూ ఆనందబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.పట్టిసీమ నుండి కోస్తా ప్రాంతానికి వచ్చే నీరు వ్యవసాయానికి ఏమాత్రం సరిపోదని ఆయన తెలిపారు. మన ప్రాంతానికి వ్యవసాయం కోసం 15 వేల క్యూసెక్కుల నీరు అవసరమై ఉండగా, పట్టిసీమ నుంచి లభించేది కేవలం 7 వేల క్యూసెక్కులే అని గమనించాలన్నారు. గతంలో వ్యవసాయం దండగని ,రైతులకు అందించవలసిన సబ్సిడీలు వారికి అందించవలసిన సౌకర్యాలను అందించకుండా చేసిన చంద్రబాబుతో,జగన్ ను పోల్చడం సరికాదు అన్నారు.రైతు పక్షపాతిగా రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిరోజు సమీక్షలు నిర్వహిస్తున్నారు అన్నారు.అదేవిధంగా బాపట్ల జిల్లాకు సంబంధించి కలెక్టర్ రంజిత్ భాష స్పందించిన తీరును ఆయన అభినందించారు. తుఫాను హెచ్చరిక వెలువడిన నాటి నుండి అనుక్షణం అధికారులను అప్రమత్తం చేస్తూ బాపట్ల జిల్లాలో ప్రాణ నష్టం ఆస్తి నష్టాలను సాధ్యమైన మేర క్రమబద్ధీకరించడంలో ఆయన సఫలమయ్యారని అన్నారు.అనంతరం ఐలవరం భట్టిప్రోలు రహదారి వెంట నీట మునిగిన వరి పొలాలను మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు తో కలిసి ఆయన పరిశీలించారు.తుఫానువలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని వారు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తహసిల్దారు డి వెంకటేశ్వరరావు,ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి దేవరాజ్,గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సౌమ్య రేవతి,వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య,ఎంపీటీసీలు మురుగుడు శ్రీనివాసరావు, నన్నెపాముల చంటి,జిల్లా యువజన విభాగం కార్యదర్శి పిజి అరుణ్ శాస్త్రి,పలువురు వైకాపా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్న హనుమారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కళాశాలలో ఘనంగా నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కందుల రాజశేఖర్ రెడ్డి, సిఎస్సి విభాగాధిపతి సురేంద్రారెడ్డి, డిప్లమా ఇంచార్జ్ షేక్ అబ్దుల్ కలాం, సివిల్ విభాగాధిపతి సాయిబాబా, ఈసి ఈ.పుష్పలత, ఎస్ అండ్ హెచ్ సత్యవాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



కనిగిరి, మేజర్‌న్యూస్: అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజీ యంపిటిసి సభ్యులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ డి.వెంకటయ్య అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏరువారిపల్లి గ్రామంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వీరంరెడ్డి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జార్జి కళాశాలలో బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ డాక్టర్ అదిమూలపు సురేష్ హాజరై డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పిచ్చయ్య, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కెసిహెచ్ ఓబుల్ రెడ్డి, పోరెడ్డి చెంచి రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్-ఎస్పిఓ రేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాలకు పరిరక్షణ సొసైటీ కాటమల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో ప్రసాద్ బాబు అంబేద్కర్ గురించి కులమాతాలకు అతీతంగా గొప్ప వ్యక్తి అని ప్రసంగించడం జరిగింది. ఎంపీపీ తులసమ్మ, జడ్పిటిని, ఎంపిటీసీ, ఉపాధి హామీ పథకం ఏపీవో ఏడుకొండలు, ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది ఓబుల్ రెడ్డి, సలీం, పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో మిచాంగ్ తుఫాను వల్ల చాలా పంట నష్టమైనదనీ, మిరప పంట, పొగాకు, పప్పు, శనగలు, మినుములు, మరియు చాలా రకముల పంటలు నష్టమైనవి జిల్లాలో మిరప సాగుచేసిన, పంటకు వచ్చే టైంలో, తుఫాను వల్ల పంట నష్టము వచ్చినది. మార్కాపురం అసెంబ్లీ, ఎర్రగొండపాలెం అసెంబ్లీ, గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీలో మిరప పంట సుమారు 1500 ఎకరాలు నష్టమైనది. ఒంగోలు, చిన్నగంజాము, కొండేపి పరిసర ప్రాంతంలో సుమారు పదివేల హెక్టర్లు, పొగాకు, పప్పు శనగలు, మినుము మొదలగునవి పంట నష్టం జరిగినది. కావున ప్రభుత్వం పరిశీలించి నష్టపరిహారము, రైతులకు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఈ మిచంగ్ తుఫాను వల్ల, కౌలు రైతులు, రైతులకు, ప్రభుత్వము నష్టపరిహారం ఇవ్వవలసినదిగా డిమాండ్, చేస్తున్నాం. బుధవారం కొంతమంది రైతులతో కలసి, బిజెపి



జిల్లా కిసాన్ మోర్చా బృందంతో, జిల్లాలో అన్ని ప్రాంతంలో తిరిగి, నష్టం ఎంత వాటిల్లినది తెలుసుకున్నాము, మా బృందంలో పాల్గొన్నవారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు, బొంతల కృష్ణ, ప్రధాన కార్యదర్శి శాతరాజు పల్లి చంద్రశేఖర్, మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, మార్కాపూర్ మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు మరియు టౌన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ఆవులమందలో భారీ నష్టం

కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను వలన రైతుల పండించిన పంట దెబ్బతిని రైతన్నలు కోలుకోలేని పరిస్థితి నెలకొన్నది. అందులో భాగంగా కురిచేడు మండలంలో నమోదైన వర్షపాతానికి ఈదురుగాలులకి రైతన్నల పంట పొలాలు అతలాకుతలమైనవి. ఆరుగాలం శ్రమించి కష్టపడి నోటికాడికి వచ్చిన పంట మట్టి పాలు, నీటిపాలు అయినవి. రైతన్న బరువెక్కిన గుండెతో బాధలు దిగమింగుకొని పంట నష్టం జరిగిన విధానాన్ని చూసి తట్టుకోలేకపోతున్నాడు. పంట ఏపుగా పెరగటానికి ప్రతిరోజు పసిపిల్ల లాగా చూసుకుంటూ తన వద్ద పంటల పెట్టుబడికి కావాల్సిన పెట్టుబడి లేకపోయినప్పటికీ పుట్టిన కాడల్లా అప్పు తీసుకొచ్చి పంట పొలాల్లో పెట్టుబడి పెట్టి చివరికి ఒక్కరోజు అకాల వర్షానికి కర్షకుని తలరాతే మారిపోయింది. కుటుంబం కుటుంబం లబోదిబో అంటూ ఆర్తనాతాలు విన్నవింటాయి. ఎవరికి చెప్పలేక కుమిలి కుమిలి తనలో తను బాధపడాల్సిన పరిస్థితి, తుఫాను వల్ల కర్షకునికి కలిగిందంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వం స్పందించి ఆదుకుంటే తప్ప రైతన్న తిరిగి కోలుకోలేని పరిస్థితి. కురిచేడు మండలంలో



మండల వ్యవసాయ అధికారి ఆవులమంద పంచాయతీలో కల్లూరు పంచాయతీల్లో వేసిన పంట పొలాలను పరిశీలించారు. వరి పంట, దెబ్బతిని వరి కంకులు నేలకొరిగాయి. బార్లీ పొగాకు కు ఏర్పాటుచేసిన పాకాలు పైకప్పు పట్టలు ఈదురుగాలి కి తొలగిపోయి వర్షాని కి తడిసిన పరిస్థితి. మిర్చి పంట నేలకొరిగిన పరిస్థితి. కంది పూత పింద రాలి అపార నష్టం సంభవించింది. మండల వ్యవసాయ శాఖ వారు పూర్తిగా దృష్టి పెట్టి ప్రతి గ్రామంలో పంటలకు సంబంధించిన నష్టాన్ని తిరిగి పరిశీలించి నివేదికను పంపించి రైతన్నలకు పంట నష్టాన్ని అందిచే విధంగా సహాయ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తుఫాను వల్ల నష్టపోయిన పొలాలు పరిశీలించిన ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మరపగుంట్ల పంచాయతీ లోని రైతు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మిరప తోట ను మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం నాడు పరిశీలన చేయటం జరిగింది. ఈ రైతు మొత్తం 10 ఎకరాలు మిరప నాటటం జరిగింది, ఇందులో 5ఎకరాలు ముదురుగా, మిగిలిన 5ఏ లేతగా నాటటం జరిగింది. ముందు నాటిన మిరప బాగా కాపుతో ఉండటం వల్ల ఈ వర్షం కి పూర్తిగా చెట్టు నేలకు వరిగి పోవటం జరిగింది. దీని వల్ల కాయలు, తెల్లగా రావటం, కుళ్ళి పోవటం, జరుగుతుంది అని ఇంకా గాలులకు చాలా కొమ్మలు విరిగి పడటం జరిగింది మొత్తంగా ఈ రైతు సుమారుగా ఈ తూఫాన్ వల్ల, ఒక 10లక్షలు నష్టం వస్తాదని తెలియజేయటం జరిగింది ప్రభుత్వం ఈ రైతులను నష్టపరిహారం



వెంటనే అందించాలని ఆయన అన్నారు. బొల్లవరం గ్రామంలో వరి పొలాలను పరిశీలించారు. ఆయన వెంట నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలమేంద్ర భూపాల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండలంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొగాకు పంటను పరిశీలించిన బోర్డు అధికారులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాన్ ప్రభావం గత రెండు రోజులు కురిసిన వర్షాలకు రైతులు సాగు చేసిన పొగాకు పంటలో వర్షపునీలు నిల్వ ఉండటం టంగుటూరు వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చిలుకూరుపాడు, నర్సింగోలు గ్రామాల్లో గ్రామాల్లో రైతు సాగుచేసిన పొగాకు పంటలను పరిశీలించారు. నీళ్లు నిలువ ఉన్నాయని వాటిని తొలగించే కార్యక్ర మం చేపటాలని రైతులు పలు సలహా లు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు బోర్డు అధికారుల సలహాలు, సూచన తప్పనిసరిగా తీసుకో వాలన్నారు.

## పొలాలను పరిశీలించిన ఎపి రైతు సంఘ మండల కార్యదర్శి ఏడుకొండలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండల రైతు సంఘము మండలంలోని పలు గ్రామాలు తిరిగి పంటలు పరిశీలన చేశారు. మండలంలో ప్రధానంగా మిర్చి, కంది, పొగాకు, మినుము, శనగ, బొబ్బర పలు రకాల పంటలు సాగు చేశారు. ఎకరానికి 20వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశారు. ఈనెల 3,4,5 తేదీల్లో కురిసిన వర్షాల వలన అన్ని రకాల పంటలు నీట మునిగి నష్టపోయాయి. పంట పెట్టుబడి కూడా రాదని మండలంలో ఉన్న రైతాంగం లబోదిబో అంటున్నారు. కనుక ప్రకృతి వైపరీత్యం వలన నష్టపోయిన రైతాం గాన్ని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవా ల్సిందిగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి పంట ఏడుకొండలు డిమాండ్ చేశారు.









# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాలను ఒంగోలులో అట్టహాసంగా జరిపారు. ప్రభుత్వంతో పాటు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు నిర్వహించి అంబేద్కర్ ఘన నివాళులర్పించారు.

### ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో....

ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌సిఎం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఉద్యోగి ప్రయిత్నంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్, ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు కొలకలూరి ప్రభాకర్, షాలేంరాజు, మస్తాన్, పవన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో...

అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో 'అంబేద్కర్ అమర్ హై' " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఇండియా మిషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కరవది అనిల్ , ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈదర విజయబాను, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. ప్రసన్నకుమార్, గుత్తి కోటేశ్వరరావు, కొండేపి నియోజకవర్గ ఇంచార్జ్ నత్తల క్రాంతి కుమార్, జరుగుమల్లి మండల కన్వీనర్ గంజి రాంబాబు, టంగుటూరు మండలం సోషల్ మీడియా కన్వీనర్, శివ కృష్ణ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించారు.



### సామాజిక వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ భీం రావ్ అంబేద్కర్

సమాజం యావత్తూ గర్వపడేలా అంచెలంచెలుగా ఎదిగిన మహోన్నత వ్యక్తి, సామాజిక వైతాళికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, నేడు ఆయన చూపిన మార్గంలోనే యువత పయనించడం ఎంతైనా అవసరం ఉందని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఏ.కే.యు.క్యాంపస్ లో జరిగిన బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలకు డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిడిసి డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి. సోమ శేఖర, ఏ.సి. ఈ . డాక్టర్ బి. పద్మజ, అకడమిక్ డీన్ డాక్టర్ కె. గంగాధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి.వెంకట్రావు,డాక్టర్ ఆర్. శ్రీనివాసులు, డాక్టర్ డి.హాసన్, డాక్టర్ ఎ.అమృత వల్లి, డాక్టర్ వనిత, డాక్టర్ సురేష్ లతో పాటు ఫైనాన్స్ ఆఫీసర్ కే.వి.కృష్ణా రావు, అధ్యాపకేతర సిబ్బంది సుభానీ, డాక్టర్ సి.హెచ్. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



### వాణిజ్య పన్నుల శాఖ ఒంగోలు సర్కిల్ కార్యాలయంలో....

బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలను వాణిజ్య పన్నుల శాఖ ఒంగోలు సర్కిల్ కార్యాలయంలో దుంపా ఝాన్సి అసిస్టెంట్ కమిషనర్ సారథ్యంలో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర అధ్యక్షులు పైనం మల్లికార్జునరావు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి నెల్లూరు డివిజన్ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి చేతులు మీదుగా పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొని సభను విజయవంతం చేశారు.

### ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో....

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి సందర్భంగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఘనంగా నివాళులర్పించారు. తోరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ తిరివిదీ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు జనరాజు పల్లి ఆంజనేయులు మాదిగ, అంగలకుర్తి ప్రసాద్ మాదిగ, ఎండ్లూరి చిట్టిబాబు మాదిగ రాజు మాదిగ, చంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

దేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం సాధన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆహరహరం శ్రమించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక హెచ్ సి ఎం కళాశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, కొలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వి. బాలకోటయ్య పాల్గొన్నారు.

### దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో...

రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 67వ, వర్ధంతి సందర్భంగా ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురు వున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన సభ జరిగినది. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రియతమ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజీ, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ కుమార్ చిట్టి మాల జిల్లా ఉన్నతాధకారులు రవికుమార్, నాయక్, జిల్లా అధ్యక్షులు కోటి మాదిగ, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య పట్రా బంగారం, కుమార్లు పాల్గొన్నారు.

# దండలు, దండాలేనా ఎస్సీ, ఎస్టీ ఫైల్స్ పరిష్కరించరా...?

## ఎస్సీ, ఎస్టీ కేసులకు మూడు కోట్ల నిధులు మంజూరు విడుదల చేయాలి

### దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేయటం, దండాలు పెట్టడమేనా ఎస్సీ ఎస్టీ కేసుల ఫైల్లు పరిష్కారం చేయరా? ఎస్సీ ఎస్టీ కేసులకు రిలీఫ్ ఫండ్ మూడు కోట్లు మంజూరు చేయించాలని దళిత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక ఒంగోలులోని హెచ్ సి ఎం కాలేజీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం జరిగిన అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమంలో నీలం నాగేంద్రం మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు దండలు వేయటం, దండాలు పెట్టడంతోనే అగ్రకుల ప్రభుత్వాలు దళితుల్ని మభ్యపెడుతున్నారన్నారు. దళితుల సంక్షేమానికి రక్షణకు రాజ్యాంగం కల్పించిన చట్టాలకు, హక్కులకు పోటీలు పడి మోడీ జగన్ ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి నిధులు ఇవ్వకుండా నిలువునా ముంచేసి అంబేద్కర్ విగ్రహాలు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాలు నిర్మిస్తున్నామని నాలుగేళ్లగా జగన్ ప్రభుత్వం చెప్తుందన్నారు. ఒంగోలులో 27 సంవత్సరముల నుండి నిధులు మంజూరైన అంబేద్కర్ ఆడిటోరియానికి శంకుస్థాపన చేయకుండా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఒంగోలు పట్టణంలో కోడూరి శాంతి దళిత మహిళ హత్య కేసులో రెండు సంవత్సరములు అయినా వారి కుటుంబాలకి రిలీఫ్ మంజూరు చేయలేదన్నారు. అలాగే చీమకుర్తిలో జరిగిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టీ మహిళ హత్య కేసులో వారి కుమార్తెలకు ఉద్యోగం, ఎస్సీ ఎస్టీ పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. ఒంగోలు లోనే జరిగిన తాళి కోట మౌనిక బలం మరణం కేసులో ఉద్యోగం మరియు పెన్షన్ కూడా మంజూరు చేయలేదన్నారు. దళితుల సంక్షేమానికి రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు అమలులో ఉన్న చట్టాలను జిల్లా కలెక్టం, ఎస్పీలు అమలు చేయడమే అంబేద్కర్‌కి ఇచ్చిన నిజమైన నివాళి అని నీలం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, నారాయణ, ఆనంద్ తదితరులున్నారు.



# 28వ డివిజన్‌లో విజయవంతంగా జన చైతన్యయాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 54వ రోజు ఒంగోలులోని 28వ డివిజన్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులుతో మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి పాలన లో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అలానే పెద్దలు మాట్లాడుతూ నీతిమంతుడైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి మా బిడ్డల భవిష్యత్తు కోసం మద్దతు తెలియజేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జగన్ రెడ్డి పోవాలి పవన్ అన్న రావాలి నినాదంతో జనచైతన్య యాత్ర 28వ డివిజన్ లో సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష,3వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, జనసేన నాయకులు చెన్ను నరేష్,నరసింహారావు, పాపిశెట్టి అనిల్, సాయి కృష్ణ,యాదల సుధీర్, ఉంగరాల వాసు, తాటిపత్రి జాన్,షేక్ కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మిరప పంట పరిశీలన



పొదిలి, మేజర్‌న్యూస్ : తుఫాన్‌కి దెబ్బతిన్న మిరప తోటలను మండలంలోని కుంచెపల్లి, ఆముదాలపల్లి గ్రామాల్లో ఉద్యనాధికారి డి. సంధ్య పరిశీలించారు. తుఫాను వలన అధికంగా కాపు ఉన్న మిరప తోటలు దెబ్బతిన్నవని తెలిపారు. రైతులు నిలిచిన నీటిని త్వరగా తీసివేసి 19-19-19 లేదా 13-0-45 పిచికారి చెయ్యాలి అని రైతులని ఆదేశించారు. పాడైన మిరప పంటలలో వేరు కుళ్ళు రాకుండా నివారణకు మెటలాక్సిల్ మాంకోజెబ్ 2 గ్రాములు నీటిలో కలిపి మొక్క మొదటి భాగంలో పోయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిగదుర్తిపాడు మరియు కుంచెపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు బి. నర్మద,ఆర్. గోవిందమ్మ పాల్గొన్నారు.